RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 318 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

గురువారం
06, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కుట్రల సూత్రధారి బండి

### ట్విట్టర్ వేదికగా కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్,ఏప్రిల్5 (ప్రజామంటలు): పదో తరగతి ప్రశ్న పత్రం లీకేజీ కుట్ర వెనుక సూత్రధారిగా తేలిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పై మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా బండి సంజయ్‌పై ఘాటు విమర్శలు చేశారు. పిచ్చోని చేతిలో రాయి ఉంటే.. వచ్చి పోయేటోళ్లకు ప్రమాదం.. కానీ అదే పిచ్చోని చేతిలో ఒక పార్టీ ఉంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదమని మంత్రి హెచ్చరిం చారు. తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నపత్రాలు లీక్ చేసి అమాయకులైన విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో బీజేపీ నాయకులు చెలగాటం ఆడుతున్నారని కేటీఆర్ విమర్శించారు.

# పథకం ప్రకారమే..!

## బండి సంజయ్ ఆధ్వర్యంలోనే పేపర్ లీక్..!

- ★ టెన్త్ పేపర్ లీక్ వ్యవహారంలో కుట్ర కోణం
- ★ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర
- ★ వాట్సాప్ మెసేజీల్లో అసలు విషయాలు గుర్తించాం
- ★ ఎ1గా బండి సంజయ్ పేరుతో రిమాండ్ రిపోర్ట్
- ★ బండి సంజయ్ అరెస్ట్‌పై స్పీకర్‌కు సమాచారం
- ★ వివరాలు వెల్లడించిన వరంగల్ సిపి రంగనాథ్



వరంగల్,ఏప్రిల్5(ప్రజామంటలు): టెన్త్ పేపర్ లీక్ వ్యవహారంలో కుట్ర కోణం దాగి ఉందని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే వ్యూహం ఉందని వరంగల్ సీపీ రంగనాథ్ వెల్లడించారు. విద్యార్థుల్లో గందరగోళం సృష్టించడం ద్వారా ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను ఎగదోసే కుట్ర ఉందన్నారు. ఇందులో బండి సంజయ్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వాట్సాప్ సమా చారం, పేపర్ లీక్ వ్యవహారంలో కీలకంగా మారిందన్నారు. బండి సంజయ్ ప్రశాంత్‌తో మాట్లాడిన విషయా కూడా ఉన్నాయన్నారు. ఈటెల, ఈటెల పిఎ కూడా ప్రశ్నాపత్రాలను వాట్సాప్ చేశారని సిపి తెలిపారు. టెన్త్ పేపర్ లీక్ కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. వరంగల్ సీపీ రంగనాథ్ వివరాలను మీడియాకు వెల్లడిం చారు. ఎ1గా బండి సంజయ్ ఉన్నట్లుగా ప్రకటించారు. ఎ2 గా ప్రశాంత్, ఎ3 మహేష్, ఎ5 శివగణెశిష్ ఉన్నట్లుగా వెల్లడించారు. నిందితుడు బూర ప్రశాంత్ గతంలో జర్నలిస్టుగా పని చేశాడని, ప్రస్తుతం అతనికి ఏ మీడియా సంస్థతో సంబంధం లేదని స్పష్టం చేశారు. బయటకు వచ్చిన పేపర్ ఫోటోను బండి సంజయ్ సహా ఈటల రాజేందర్ పీఏ, ఇతరలు చాలామందికి పంపారని సీపీ రంగనాథ్ చెప్పారు. పేపర్ ను ప్లాన్ ప్రకారమే షేర్ చేస్తున్నారని తెలిపారు. బండి సంజయ్ తమకు ఫోన్ ఇస్తే ఇంకా చాలా విషయాలు తెలుస్తాయని, కానీ ఆయన ఇవ్వడం లేదన్నారు. బండి సంజయ్, ప్రశాంత్ మధ్య పలు కాల్స్, చాట్స్ జరిగినట్లుగా సీపీ తెలిపారు. బండి సంజయ్ డైరక్షన్ లోనే ఇదంతా జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర జరిగిందని సీపీ రంగనాథ్ తెలిపారు. టెన్త్ హిందీ పేపర్‌ను ప్రశాంత్ వైరల్ చేశాడని, మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేశామని వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు. ప్రశాంత్, మహేష్ ప్రశ్నాపత్రాన్ని బండి సంజయ్‌కు పంపారని, బండి సంజయ్‌కు ఉదయం 11.24 గంటలకు

మిగతా... 2లో

### బండి సంజయ్‌కు 14 రోజుల రిమాండ్

#### హన్మకొండ సెషన్స్ కోర్టు జడ్జి ఆదేశాలు

#### ఖమ్మం తరలించే యోచనలో పోలీసులు

వరంగల్,ఏప్రిల్5(ప్రజామంటలు): పదో తరగతి ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారం కేసులో హన్మకొండలోని మొదటి సెషన్స్ కోర్టు జడ్జి అనిత రాపోలు ఎదుట బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు ప్రవేశపెట్టారు. ఇరు వైపుల వాదనలు విన్న అనంతరం జడ్జి.. బండి సంజయ్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ నెల 19వ తేదీ వరకు రిమాండ్ విధించారు. బండి సంజయ్‌ను పోలీసులు ఖమ్మం జైలుకు తరలించనున్నారని తెలుస్తోంది. ఖమ్మం వెళ్లే మార్గంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. బండిసంజయ్ తోపాటు మరో ముగ్గురు నిందితులను కూడా ఖమ్మం జైలుకు తరలించనున్నట్లు తెలుస్తోంది. కాగా.. హన్మకొండ మేజిస్ట్రేట్ ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను పోలీసులు హాజరుపర్చారు. సంజయ్ తరపున లాయర్లు బెయిల్ పిటి షన్ దాఖలు చేశారు. ఇరువర్గాల వాదనలు ముగిశాయి.



గంట ముందు వరంగల్ సీపీ రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ టెన్త్ హిందీ పేపర్‌ను ప్రశాంత్ వైరల్ చేశాడని, మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రశాంత్, మహేష్ ప్రశ్నాపత్రాన్ని బండి సంజయ్ కు పంపారని, బండి సంజయ్‌కు ఉదయం 11.24 గంటలకు కృశ్చన్ పేపర్

మిగతా... 2లో



## వేడెక్కిన రాజకీయం

- ★ ప్రధాని మోడీ పర్యటన వేళ బండి అరెస్ట్
- ★ అగ్గిమీద గుగ్గిలం అవుతున్న బిజెపి శ్రేణులు

హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజామంటలు): రాష్ట్రంలో రాజకీయం వాతావరణం వేడెక్కింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ వ్యవహారంతో మొదలయిన రగడ .. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌తో మరింత తీవ్ర దుమారం రేపుతోంది. ఇప్పటికే రెండు పార్టీల మధ్య పొలిటికల్ వార్ నడుస్తున్న సమయంలో బండి సంజయ్ అరెస్ట్

మిగతా... 2లో

## పసిపిల్లలతో బీజేపీ క్షుద్ర రాజకీయం

- ★ పేపర్ లీక్ అంతా బండి సంజయ్ కుట్ర
- ★ అడ్డంగా దొరికిన బిజెపి నేతలు
- ★ పేపర్లు లీక్ చేసింది బండి అనుచరులే
- ★ పిల్లల జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి
- ★ దమ్ముంటే రాజకీయంగా కొట్లాడుదాం
- ★ ఇక్కడున్న కెసిఆర్ ప్రభుత్వం అని గుర్తించు
- ★ మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి హరీష్ రావు

మెదక్,ఏప్రిల్5(ప్రజామంటలు): పేపర్ లీకులు చేసినవాళ్లంతా బీజేపీవాళ్లే.. బండి సంజయ్ దే ప్లాన్ అని మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ ముందు బీజేపీ పప్పులుడకయ్.. హనుమంతుడి ముందు కుప్పిగంతులొద్దని హితవు పలికారు. బుధవారం మెదక్ లో పర్యటించిన మంత్రి హరీశ్



రావు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే

మిగతా... 2లో

### బండి అరెస్ట్‌పై హైకోర్టులో నేడు విచారణ

- ★ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు

హైదరాబాద్,ఏప్రిల్5 (ప్రజామంటలు): బండి సంజయ్ అక్రమ అరెస్టుపై బీజేపీ లీగల్ సెల్



దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. దీనిపై గురువారం విచారణ జరుపుతామని పేర్కొంది. హౌస్ మోషన్ విచారణకు న్యాయస్థానం నిరాకరించి, రెగ్యులర్ విచారణ జరుపుతామని వెల్లడించింది. ఈ పిటిషన్‌లో మొత్తం ఆరుగురిని ప్రతి వాదు లుగా చేర్చింది. హోంశాఖ

మిగతా... 2లో

## విపక్ష పార్టీలకు సుప్రీంలో చుక్కెదురు

### సిబిఐ,ఇడి కేసులపై జోక్యం చేసుకోలేమన్న సిజెఐ

న్యూఢిల్లీ,ఏప్రిల్5(ప్రజామంటలు): సుప్రీం కోర్టులో ప్రతిపక్ష పార్టీలకు చుక్కెదురైంది. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ లాంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయని.. ఇటీవల 14 విపక్ష పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. తమను వేధించేందుకు, బెదిరించేందుకు దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని పిటీషన్ లో ఆరోపించారు. దీనిపై వివరణ ఇవ్వాలని సుప్రీంను కోరారు. ఈ మేరకు ప్రతిపక్ష పార్టీల తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మాను సింఘ్వీ పిటీషన్ దాఖలు చేశారు. అయితే తాజాగా సుప్రీం కోర్టు ఈ పిటీషన్ పై స్పందించింది.

మిగతా... 2లో



## బీసీ నేత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి కన్నుమూత

- శోధసముద్రంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు
- శుక్రవారం స్వగ్రామంలో అంత్యక్రియలు

(సౌడాల కమలాకర్)

మెటుపల్లి, ఏప్రిల్ 05 (ప్రజామంటలు) : మెటుపల్లి మాజీ ఎమ్మెల్యే, సుప్రీంకోర్టు న్యాయవాది, బీసీ నేత కొమిరెడ్డి రాములు హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ,బుదవారం ఉదయం కన్నుమూసారు. 2004-2009లో మెట్పల్లి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి, ప్రజల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేశారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తన సమస్యలుగా ఓపికగా



వినేవారు. మెట్పల్లి మండలం లోని వెంకట్రావుపేట గ్రామా నికి చెందిన కొమిరెడ్డి రాములు 1949 జూన్ 3న ఓ రైతు కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బీ, డీసీజెను చదివారు. ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. అప్పటి నుంచే నాయకత్వ లక్షణాలతో రాజకీయాల వైపు అడుగులు వేశారు. 1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణ తొలి ఉద్యమంలో క్రీయాశీలకంగా పనిచేశారు. స్వగ్రామం వెంకట్రావుపేట తొలి గ్రామ

మిగతా... 5లో

## ప్రజానాడి




## పేపర్ లీకేజిలో బిజెపి కుట్ర

- ★ స్వార్థ రాజకీయాలకు విద్యార్థుల జీవితాలతో ఆటలు
- ★ కుట్రదారులను ఎవ్వరినీ వదిలేదు: సబిత

వికారాబాద్,ఏప్రిల్5(ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే పేపర్ లీకేజీలు చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. తాండూరు, వరంగల్ లో టెన్త్ పరీక్ష పేపర్ లీక్ చేయడంలో బీజేపీ అనుబంధ సంఘంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాత్ర ఉందని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో సంబంధాలున్న వ్యక్తులే పేపర్ లీక్ చేసి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ పెద్దల పర్యవేక్షణలోనే బండి సంజయ్ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. బీజేపీ తన స్వార్థ రాజకీయాల కోసం ఐదు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనని ధ్వజమెత్తారు. టీఎస్ పీఎస్ సీ పేపర్ లీక్ నిందితుడు రాజశేఖర్, టెన్త్ పేపర్ లీకేజ్ లో నిందితుడిగా ఉన్న ప్రశాంత్‌కు బీజేపీ నాయకులతో సంబంధాలున్నాయని ఆరోపంచారు. వికారాబాద్ లో టెన్త్ పేపర్ లీక్ చేసిన టీచర్ కూడా బీజేపీ అనుబంధ సంఘం సభ్యులని




విమర్శించారు.

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలను కునే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాటు చేయాలనే ఉద్దేశంతోనే పదో తరగతి ప్రశ్నపత్రాలు బయటకు తీసుకొచ్చి వైరల్ చేస్తున్నారని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీపేపర్ల

మిగతా... 2లో



### ఆందోళన కలిగించేలా...

## దేశంలో కరోనా వ్యాప్తి

#### నాలుగు వేలకు పైనే కొత్త కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్5(ప్రజామంటలు): దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. రోజు రోజుకూ కొత్త కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. గత నాలుగు రోజులుగా మూడు వేల కేసులు నమోదవ్వగా..

మిగతా... 2లో

## ఆందోళన కలిగించేలా...

# దేశంలో కరోనా వ్యాప్తి

**మొదటిపేజీ తరువాయి..**

తాజాగా 24 గంటల వ్యవధిలో ఏకంగా నాలుగు వేలకు పైనే కొత్త కేసులు వెలుగు చూశాయి. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు 1,31,086 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 4,435 కొత్త కేసులు బయటపడ్డాయి. నిన్నటితో పోలిస్తే ఈరోజు కొత్త కేసుల్లో 46 శాతం మేర పెరుగుదల కనిపించింది.కాగా, 163 రోజుల తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. గతేడాది సెప్టెంబర్ 25న 4,777 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో దేశంలో కొవిడ్ బారిన పడిన వారి సంఖ్య 44,733,719కి చేరింది. ప్రస్తుతం 23,091 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక గత 24 గంటల వ్యవధిలో కరోనా కారణంగా కేరళ, మహారాష్ట్రలో నలుగురు చొప్పున, ఢిల్లీ, చత్తీస్‌గఢ్, గుజరాత్, హరియాణా, కర్ణాటక, పుదుచ్చేరి, రాజస్థాన్‌లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 15 మంది మృతి చెందారు. దీంతో కొవిడ్ మరణాల సంఖ్య 5,30,916కి పెరిగింది. ఇక దేశంలో ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల్లో 0.05 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. రికవరీ రేటు 98.76 శాతం, మరణాల రేటు 1.19 శాతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 220.66 (220,66,16,373) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

# బీజేపీ నాయకులెవరూ భయపడరు

### కెసిఆర్ ప్రభుత్వానికి కాలం చెల్లింది

### బండి అరెస్ట్పై ఆగ్రహించిన తరుణ్ చుగ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్5 (ప్రజామంటలు):** తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, ఇక ఆయనను సాగనంపడమే తరువాయి అని బండి సంజయ్ అరెస్ట్ పై బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ తరుణ్ చుగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల అరెస్ట్ తీరును తప్పుపట్టారు. బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. అరెస్టుకు కారణాన్ని వెల్లడించడంలో తెలంగాణ పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఇష్యూను బీజేపీ ప్రశ్నిస్తున్నందుకే తమ నాయకులను అరెస్టు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు భయపడే... ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అహంకారానికి బండి సంజయ్ అరెస్ట్ ఒక నిదర్శనం అని తరుణ్ చుగ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కు భయపడేది లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబం అవినీతి పాలనపై బీజేపీ పోరాడుతూనే ఉంటుందన్నారు. పరిపాలన తీరును ప్రశ్నిస్తే జైల్లో వేస్తామంటే.. బీజేపీ నాయకులెవరూ భయపడరని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో బీజేపీ కార్యకర్తలెవరూ భయపడవద్దని తరుణ్ చుగ్ భరోసా ఇచ్చారు.

# పేపర్ లీకేజిలో బిజెపి కుట్ర

**మొదటిపేజీ తరువాయి..**

లీకేజీ నుంచి పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ వరకు కుట్ర కోణం దాగి ఉందని మంత్రి తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పెద్దల పర్యవేక్షణలోనే రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజీల కుట్రకు పాల్పడ్డారని మంత్రి పేర్కొన్నారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ఐదు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుగుతారా..? అని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ఇందులో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో పదో తరగతి పేపర్ లీకేజీల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఏప్రిల్ 3న మొదటి పరీక్ష తెలుగు ప్రారంభం కాగా.. వికారాబాద్ జిల్లా తాండూరులో ఎగ్జామ్ స్టార్ట్ అయిన నిమిషాల్లోనే పేపర్ బయటికొచ్చింది. ఈ ఘటనలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత జరిగిన హిందీ పరీక్షలోనూ అదే రిపీట్ అయింది. హనుమకొండలో హిందీ క్వశ్చన్ పేపర్ లీక్ కావడంతో విద్యార్థులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ కేసులో ప్రశాంత్ అనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అనుచరుడు ఉన్నాడన్న ఆరోపణలతో ఆయనను అరెస్టు చేసి పలు కేసులు నమోదు చేశారు.

## బండి అరెస్ట్‌పై హైకోర్టులో నేడు విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

కార్యదర్శి, డీజీపీ, కరీంనగర్, రాచకొండ పోలీసు కమిషనర్లు, బొమ్మలరామారం సీఐలను ప్రతివాదులుగా చేర్చుతూ పిటిషన్ దాఖలు చేసింది. బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలను పాటించ లేదని అందులో పేర్కొన్నది. సీఆర్‌పీసీ 41సీ ప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం కుదరదని, వెంటనే సంజయ్‌ను విడుదల చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది.

# విపక్ష పార్టీలకు సుప్రీంలో చుక్కెదురు

**మొదటిపేజీ తరువాయి..**

ఈ పిటీషన్ ను పరిగణలోకి తీసుకునేందుకు తిరస్కరిస్తున్నామని తేల్చిచెప్పేసింది. ఈ పిటీషన్ పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ దీనిపై పలు సందేహాలు వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు విచారణల నుంచి..శిక్షల నుంచి తప్పించుకుకోవాలని మీరు కోరుతున్నారా అని విపక్షల తరపున పిటీషన్ దాఖలు చేసిన అభిషేక్ మాను సింఘ్విని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన సింఘ్వి ప్రతిపక్ష నాయకులకు ఎటువంటి మినహాయింపును..రక్షణను కల్పించాలని తాను కోరడం లేదని.. కేవలం పక్షపాత ధోరణి లేని చట్టం కోసం మాత్రమేనని బదులిచ్చారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే చాలామంది విపక్ష నేతల్ని అరెస్టు చేశారని ఆరోపించారు. అయినప్పటికీ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ సింఘ్వి వాదనలను అంగీకరించలేదు.రాజకీయ నాయకులు అయినంత మాత్రానా వారి కోసం సుప్రీం కోర్టు తన మార్గదర్శకాలను, విధానాలను మార్చుకోలేదని స్పష్టం చేశారు. ఇటువంటి ఆందోళనలు పార్లమెంట్ లో ప్రశ్నించాలని సూచించారు. ఆ తర్వాత సింఘ్వి తన పిటీషన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించు కున్నాడు. అయితే కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగం చేసే ప్రత్యేక కేసులు, సందర్భాలు వచ్చినప్పుడు మళ్లీ కోర్టుకి వస్తానని పేర్కొన్నారు.

# బండి సంజయ్‌కు 14 రోజుల రిమాండ్

**మొదటిపేజీ తరువాయి..**

చేరిందని సీపీ వెల్లడించారు. ఏ2 ప్రశాంత్ ఎమ్మెల్యే ఈటలకు ఉదయం 10.41 గంటలకు పేపర్ పంపాడని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఉదయం 9.30 గంటలకే ప్రశ్నాపత్రం లీకైనట్లు అసత్య ప్రచారం చేశారని, అరెస్ట్ సమయంలో బండి సంజయ్ తన దగ్గర ఫోన్ లేదన్నారని సీపీ చెప్పారు. విచారణలో బండి సంజయ్ నేరాన్ని ఒప్పుకున్నారని, బీజేపీలో చాలామందికి పేపర్ షేర్ చేశారని వరంగల్ సీపీ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రశ్నాపత్రం పంపాక ప్రశాంత్ 149 మందితో మాట్లాడాడని, పేపర్ లీక్‌కు ముందు రోజు బండి సంజయ్, ప్రశాంత్ చాట్ చేసుకున్నారని, పథకం ప్రకారమే ఇదంతా జరిగిందని సీపీ తెలిపారు. కమలాపూర్ స్కూల్ నుంచి పేపర్ బయటకు వచ్చిందన్నారు. పేపర్ లీక్ కేసులో మరికొందరు కీలక సాక్షులను ప్రశ్నించాల్సి ఉందని, అనవసరంగా ఈ కేసులో ఇరికించాలనే ఉద్దేశం తమకు లేదని, బండి సంజయ్ అరెస్ట్‌పై లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చామని సీపీ తెలిపారు. విచారణలో ఏ2 ప్రశాంత్ కూడా నేరాన్ని అంగీకరించాడని, సంజయ్ ఫోన్ దొరికి ఉంటే చాలా విషయాలు బయటకు వచ్చేవి అని సీపీ అన్నారు. ప్రశాంత్ పేపర్ బయటకు పంపిన వెంటనే బండి సంజయ్ ప్రెస్‌మీట్ పెట్టారని, బండి సంజయ్ దురుద్దేశంతోనే ఇలా చేసినట్లు నిర్ధారణ అయిందని సీపీ స్పష్టం చేశారు.

# పసిపిల్లలతో బీజేపీ క్షుద్ర రాజకీయం

మొదటిపేజీ తరువాయి..


దమ్ములేక బీజేపీ పసిపిల్లలతో క్షుద్ర రాజకీయం చేస్తోందన్నారు. బండి సంజయ్ కుట్ర నగ్నంగా బయట పడిందని..బీజేపీ ఇంత నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందా అని దేశ రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. తాండూరులో పదవ తరగతి పేపర్ లీకేజీకి పాల్పడ్డ టీచర్ బీజేపీ ఉపాధ్యాయ సంఘంలో ఉన్నారు. నిన్న అరెస్టయిన ప్రశాంత్ బీజేపీలో ఉన్నారని,.ప్రశాంత్‌కు బీజేపీ అగ్రనేతలతో సంబంధాలు ఉన్నాయని హరీశ్ రావు ధ్వజమెత్తారు. బండి సంజయ్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోయినా బుకాయిస్తున్నారని హరీశ్ రావు వెల్లడించారు. భవిష్యత్ తరాలకు బీజేపీ ఏం సందేశం ఇవ్వదలుచుకుందని నిలదీశారు. రాష్ట్రంలోని విద్యార్థులు బీజేపీ కుట్రలను గమనించాలని సూచించారు. బీజేపీకి చదువు విలువ తెలియదు..బీజేపీలో చదుకున్నోళ్లు తక్కువ ఉన్నారని ఎద్దేవ చేశారు. పేపర్ లీకేజీలో బండి సంజయ్ ప్రధాన కుట్రదారుడని ఆరోపించారు. 4వ తేదీ మంగళవారం మధ్యాహ్నం పదవ తరగతి పేపర్ లీకేజీ జరిగిందని బీజేపీ ధర్నా చేసింది.. సాయంత్రం నిందితులను విడుదల చేయాలని మళ్లీ ధర్నా చేసింది..దీంతో బీజేపీకి ఈ ఘటనతో సంబంధం ఉందని తేలిపోయిందన్నారు. ఈ వ్యవహారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బండి సంజయ్ ని సమర్ధించడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు, లీకేజీలో,ఎమ్మెల్యేల కొనుగోలులో బీజేపీ కుట్రలు రెడ్ హ్యాండెడ్ గా బయట పడ్డాయని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. బండి సంజయ్ కు కొన్ని సూటి ప్రశ్నలు వేయదలుచుకున్నా..పదవ తరగతి ప్రశ్నా పత్రం వాట్సాప్‌లో ప్రచారం చేసిన ప్రశాంత్ బీజేపీ కార్యకర్త కాదా...ప్రశాంత్ ప్రశ్న పత్రాన్ని నీకు వాట్సాప్ లో పంపింది నిజమా కాదా..రెండు గంటల్లో 142 సార్లు నీతో నిందితుడు ఫోన్లో మాట్లాడలేదా ..పనిగట్టుకుని ప్రశ్నాపత్రాలను మీడియా గ్రూపులకు, వెబ్సైట్ లకు మీ ప్రోద్బలంతో పంపింది నిజం కాదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్రాన్ని నువ్వు ఏం చేద్దామనుకుంటున్నావ్ బండి సంజయ్ అని మంత్రి హరీశ్ రావు నిలదీశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లాగా మీ గుండా గిరి తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని హెచ్చరించారు. బీజేపీకి బండి చేతిలోనే మూడినట్టుందని ఎద్దేవ చేశారు..మీకు ఫేక్ డిగ్రీలు కామన్ కావచ్చు.. కానీ ఎంతో మంది కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని తెలిపారు. బీజేపీ విష ప్రచారాన్ని విద్యార్థులు నమ్మొద్దని కోరారు. తెలంగాణను ఆగం చేసేందుకు బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది.. దాన్ని కేసీఆర్ ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. బీజేపీ కుట్రలు చేదిస్తూనే ఉంటాం.. తెలంగాణ రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం.. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్నారు. బండి సంజయ్ పై అనర్హత వేటు వేయాలని లోక్ సభ స్పీకర్ ను కోరుతున్నామని అన్నారు. విద్యార్థుల జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతోందని మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతి పిల్లలతో క్షుద్ర రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. బాలల భవిష్యత్తుతో ఎవరైనా ఆడుకుంటారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలని అన్నారు. కానీ ఇవాళ పిల్లల జీవితాలతో బీజేపీ పార్టీ చెలగాటం ఆడుతోందని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయంగా కొట్లాడటం చేతగాక దిక్కుమాలిన, దిగజారుడు రాజకీయాలకు బీజేపీ పాల్పడుతోందని హరీశ్ రావు విమర్శించారు. పట్టపగలు బండి సంజయ్, బీజేపీ పార్టీ దొరికిపోయాయని హరీశ్‌రావు అన్నారు. స్పష్టంగా దొరికిపోయిన ప్పటికీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. పిల్లల జీవితాలను తాకట్టు పెట్టి రాజకీయాలు అవసరమా అని బీజేపీ నేతలపై మండిపడ్డారు. ఏ ప్రభుత్వంపైనా భవిష్యత్తు తరాల కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని.. కేంద్రంలో బీజేపీ ఉందన్నారు. మనం భవిష్యత్తు తరాల కోసం పనిచేయాలి కానీ.. రాజకీయాల కోసం భవిష్యత్తు తరాల జీవితాలతో ఆడుకోవడం సమంజసం కాదన్నారు. ఇదంతా రాష్ట్ర, దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ అంటేనే ఒక విద్వేషం.. ఒక విచ్ఛిన్నం చేసే కుట్ర, విధ్వంసం చేసే కుట్ర అని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎంతసేపు రాజకీయాల కోసం, అధికారం కోసం ఏదైనా చేస్తారని అర్థమవుతుందని తెలిపారు. దీన్ని విద్యార్థులంతా గమనిస్తున్నారని అన్నారు. విద్యార్థులు దీన్ని తిప్పికొట్టాలని.. బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ' పదో తరగతి పిల్లలకు, తల్లిదండ్రులకు ఎక్కడా ప్రశ్నపత్రం లీకవ్వలేదు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ కుట్రలో మనం ఎవరం పడొద్దు. పిల్లలు బాగా చదువుకోవాలని, పిల్లల చదువు మీద దృష్టిపెట్టాలి. ' అని విద్యార్థులు, వాళ్ల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# పథకం ప్రకారమే..!

**మొదటిపేజీ తరువాయి..**

క్వశ్చన్ పేపర్ చేరిందని సీపీ వెల్లడించారు. ఏ2 ప్రశాంత్ ఎమ్మెల్యే ఈటలకు ఉదయం 10.41 గంటలకు పేపర్ పంపాడని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఉదయం 9.30 గంటలకే ప్రశ్నాపత్రం లీకైనట్లు అసత్య ప్రచారం చేశారని, అరెస్ట్ సమయంలో బండి సంజయ్ తన దగ్గర ఫోన్ లేదన్నారని సీపీ చెప్పారు. విచారణలో బండి సంజయ్ నేరాన్ని ఒప్పుకున్నారని, బీజేపీలో చాలామందికి పేపర్ షేర్ చేశారని వరంగల్ సీపీ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రశ్నాపత్రం పంపాక ప్రశాంత్ 149 మందితో మాట్లాడాడని, పేపర్ లీక్‌కు ముందు రోజు బండి సంజయ్, ప్రశాంత్ చాట్ చేసుకున్నారని, పథకం ప్రకారమే ఇదంతా జరిగిందని సీపీ తెలిపారు. కమలాపూర్ స్కూల్ నుంచి పేపర్ బయటకు వచ్చిందన్నారు.

పేపర్ లీక్ కేసులో మరికొందరు కీలక సాక్షులను ప్రశ్నించాల్సి ఉందని, అనవసరంగా ఈ కేసులో ఇరికించాలనే ఉద్దేశం తమకు లేదని, బండి సంజయ్ అరెస్ట్‌పై లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చామని సీపీ తెలిపారు. విచారణలో ఏ2 ప్రశాంత్ కూడా నేరాన్ని అంగీకరించాడని, సంజయ్ ఫోన్ దొరికి ఉంటే చాలా విషయాలు బయటకు వచ్చేవి అని సీపీ అన్నారు. ప్రశాంత్ పేపర్ బయటకు పంపిన వెంటనే బండి సంజయ్ ప్రెస్‌మీట్ పెట్టారని, బండి సంజయ్ దురుద్దేశంతోనే ఇలా చేసినట్లు నిర్ధారణ అయిందని సీపీ స్పష్టం చేశారు. పరీక్షల వ్యవస్థను దెబ్బతీసేలా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర చేస్తున్నారని.. అందుకే ముందస్తు చర్యగా ఆయనను అరెస్టు చేశామని పోలీసులు ప్రకటించారు. వికారాబాద్, కమలపూర్‌లో పేపర్ లీకేజ్ లపై బండి సంజయ్ ప్రెస్ నోట్ ఇచ్చారని, పేపర్ లీకేజ్‌లకు ప్రభుత్వమే బాధ్యతంటూ.. విద్యార్థులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించారని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ధర్నాలు చేయాలని, పరీక్షల నిర్వహణకు విఘాతం కలిగేలా ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు ఉద్దేశపూర్వకంగా పిలుపునిచ్చారని పోలీసులు పేర్కొన్నారు. బండి సంజయ్ చర్యల వల్ల పరీక్షలు నిర్వహించడం ఇబ్బంది కరంగా మారే అవకాశం ఉందని అందుకే ముందస్తుగా అరెస్టు చేశామన్నారు. అనేక మంది విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకుని, పరీక్షలకు విఘాతం కలగకుండా ఉండేం దుకే బండి సంజయ్‌ని ప్రివెన్షన్ కింద అరెస్ట్ చేశామని పోలీసులు స్పష్టం చేశారు.హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో టెన్త్ హిందీ ప్రశ్నపత్రాన్ని బయటకు తీసుకొచ్చిన కేసులో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను బుధవారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో బండి సంజయ్‌ను ఏ1గా చేర్చారు. ఏ2గా ప్రశాంత్, ఏ3గా మహేశ్,



ఏ4గా మైనర్ బాలుడు, ఏ5గా మోతం శివగణేశ్, ఏ6గా పోగు సురేశ్, ఏ7గా పోగు శశాంక్, ఏ8గా దూలం శ్రీకాంత్, ఏ9గా పెరుమాండ్ల శార్మిక్, ఏ10గా పోతబోయిన వసంత్ పేర్లను చేర్చారు. సంజయ్‌పై కమలాపూర్ పోలీసులు తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్, 1997 లోని సెక్షన్ 5 కింద కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 120 బీ, సెక్షన్ 420 కింద కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో బండి సంజయ్‌ను పోలీసులు హనుమకొండ కోర్టు కాంప్లెక్స్ పక్కనే జడ్జి అనిత రాపోలు ఎదుట ప్రవేశపెట్టారు. అయితే బండి సంజయ్‌ను జడ్జి ఎదుట ప్రవేశపెట్టేందుకు తీసుకువస్తున్నారని బీజేపీ కార్యకర్తలకు సమాచారం తెలియడంతో అక్కడికి భారీగా చేరుకున్నారు. బీజేపీ లీగల్ సెల్ ప్రతినిధులు కూడా చేరుకున్నారు. అయితే ఏ ఒక్కరిని కూడా లోపలికి అనుమతించ కుండా అటు కోర్టు గేటు వద్ద, ఇటు జడ్జి ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ శ్రేణులు కూడా అక్కడకు భారీగా చేరుకున్నారు. ఇరు వర్గాలు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. కరీంనగర్‌లో బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం పీఎస్‌కు తరలించారు. అక్కడ్నుంచి జనగామ పట్టణం మీదుగా పాలకుర్తికి తరలించారు. పాలకుర్తి పిహెచ్‌సీలో బండి సంజయ్‌కు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ మెజిస్ట్రేట్ ఎదుట సంజయ్‌ను పోలీసులు హాజరు పరిచారు. టెన్త్ హిందీ ప్రశ్నపత్రం లీక్ కేసులో బీజేపీ కార్యకర్త బూరం ప్రశాంత్‌ను మంగళవారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కేసులో రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇందులో బండి సంజయ్‌ను ఏ1గా నమోదు చేశారు పోలీసులు. హిందీ ప్రశ్నపత్రంను వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ చేయడంతోపాటు నిందితులు, బండి సంజయ్ అరెస్టు టైం లైన్ పేర్కొన్నారు. కమలపూర్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 9.30 నిమిషాలకు పరీక్ష మొదలైనంది. శివ అనే బాలుడు ఫస్ట్ ఫ్లోర్ కు చెట్టుఎక్కి రూమ్ నెంబర్ 3 వద్దకు వెళ్ళాడు. హరీష్ అనే విద్యార్థి నుంచి హిందీ పేపర్ తీసుకున్నాడు. 9.42 నిమిషాలకు తన సెల్ ఫోన్లో ఫోటో తీసుకొని 9.45 నిమిషాలకు బయటకు వచ్చాడు. ఆ ఫోటో శివగణెశిష్ అనే యువకుడికి పంపిస్తాడు. శివగణెశిష్ 9.59 నిమిషాలకు ఃూఅ-2019- 20 వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేశాడు.. ఈ గ్రూప్ నుంచి మహేష్ అనేవ్యక్తి ఐటిఅలో ల్యాబ్ అసిస్టెంట్ గా పనిచేస్తుంటాడు.. ప్రశాంత్ అనే మాజీ జర్నలిస్టుకు 10.04 నిమిషాలకు పంపించాడు. ప్రశాంత్ 10.47 నిమిషాలకు సీను ఫ్రెండ్స్ గ్రూప్ లో పోస్ట్ చేశాడు. అనంతరం 11.11 నిమిషాలకు బ్రేకింగ్ తయారుచేసి అదే గ్రూప్ లో పోస్ట్ చేశాడు.. ఆ తర్వాత 11.30నిమిషాలకు బండి సంజయ్ కి పోస్టు చేశాడు. గ్రూప్ లలో పోస్ట్ చేయడంతో పాటు, కొంతమంది జర్నలిస్టులకు, బీజేపీ నాయకులకు పోస్టు చేశాడు. రెండు గంటల వ్యవధిలో 142 కాల్స్ మాట్లాడాడు..పేపర్ బయటకు పోస్ట్ చేసిన నిందితులతో పాటు ప్రశాంత్ ను కస్టడీలోకి తీసుకున్నారు.. మంగళవారం రాత్రి 8.33 నిమిషాలకు సీపీ మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలోనే ప్రశాంత్ బండి సంజయ్ కి ప్రశ్నపత్రాలు పోస్టు చేసిన విషయం మీడియా ముందు ప్రకటించారు.. అనంతరం శివగణెశిష్, ప్రశాంత్ తో పాటు మైనర్ బాలుడు శివను అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత 10.30 నిమిషాలకు బీజేపీ కార్యకర్తలు వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంను ముట్టడించారు.. అనంతరం 11 గంటలకు కరీంనగర్ నగర్ లోని బండి సంజయ్ నివాసానికి పోలీసులు చేరుకున్నారు. 11.30 నిమిషాలకు బండి సంజయ్‌ని అరెస్ట్ చేశారు.. కరీంనగర్ నుండి బొమ్మలరామారంకు తెల్లవారుజామున 3.33 నిమిషాలకు తరలించారు. ఆ తర్వాత బీజేపీ కార్యకర్తల ఆందోళన, అరెస్టులు జరిగాయి. ఉదయం 10.గంటలకు బండి సంజయ్ ని పోలీస్ వాహనంలో వరంగల్ వైపు తీసుకువచ్చారు.. భువనగిరి, ఆలేరు, జనగామ, పాలకుర్తి, తొర్రూరు, జఫర్ గఢ్ మీదుగా మడికొండలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తీసుకొచ్చారు..సాయంత్రం 4.12 నిమిషాలకు మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు.

# వేడెక్కిన రాజకీయం

**మొదటిపేజీ తరువాయి..**

మరింత దుమారం రేపుతోంది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్ విచారణ చేస్తున్న సమయంలోనే... టెన్త్ క్లాస్ హిందీ పేపర్ వాట్సాప్ లో బయటకు రావడం కలకలం రేపింది. హిందీ పేపర్ బయటకు రావడం వెనుక బండి సంజయ్ కుట్ర ఉందని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల8న ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఉంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ అరెస్ట్ పై బీజేపీ శ్రేణులు భగ్గుమంటున్నారు. మోడీ టూర్ ను అడ్డుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని బీజేపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. బిజెపి వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్ ఛుగ్ ఇదే ఆరోపణ చేశారు. ప్రధానిని రాకుండా కెసిఆర్ కుట్ర పన్నారని మండిపడ్డారు. ఈనెల 8న రాష్ట్రానికి రానున్న మోడీ.. సికింద్రా బాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణతోపాటు పలు రైల్వే, రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయనున్నారు. దీనితోపాటు పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభలో పాల్గొననున్నారు. మోడీ హాజరయ్యే పరేడ్‌గ్రౌండ్స్ సభకు బీజేపీ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే జనసమీకరణపై దృష్టి పెట్టిన పార్టీ నాయకత్వం.. పెద్ద సంఖ్యలో కార్య కర్తలను, ప్రజలను తరలించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. మంగళవారం బిజెపి నేతలంతా ఏర్పాట్లపై చర్చించారు. రాత్రికిరాత్రే బండిని అరెస్ట్ చేయడంతో బిజెపి శ్రేణులు భగ్గుమంట ౦న్నాయి. సభలో ప్రధాని మోదీతోపాటు పలువురు కేంద్రమంత్రులు, జాతీయ, రాష్ట్రస్థాయి నేతలు పాల్గొననున్న నేపథ్యంలో భారీస్థాయిలో సభను విజయవంతం చేయడం ద్వారా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపాలని భావిస్తున్న సమయంలో బండి ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీఎం కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ విచారిస్తుండటం.. కవితను ఈడీ అరెస్టు చేస్తుందనే ప్రచారం, రాష్ట్రంలో సంచలనంగా మారిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు, దానిపై బీఆర్ఎస్,బీజేపీ నేతల మధ్య మాటల మంటలు కొనసాగుతున్నాయి. ఈసారి ఎలాగైనా తెలంగాణలో పాగా వేయాలన్న లక్ష్యంతో బీజేపీ వ్యూహారచన చేస్తోంది. బీఆర్ఎస్ సర్కారు, సీఎం కేసీఆర్ కుటుంబం, ఆ పార్టీ నేతలపై దూకుడుగా విమర్శలు, ఆరోపణలు చేస్తోంది. ఇటు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసుపై కేసీఆర్ సర్కార్ పై బీజేపీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తోంది. మరోవైపు.. బీఆర్ఎస్ నేతలు విమర్శలు, ప్రత్యారోపణలతో రాష్ట్ర బీజేపీ నాయకులపై విరుచుకుపడుతు న్నారు. ఇలాంటి సమయంలో మోడీ రాష్ట్ర పర్యటన ఉత్కంఠ రేపుతోంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రధాని మాట్లాడే అంశాలు, ఆ తర్వాత జరిగే పరిణామాలు.. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసేలా ఉంటాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పర్యటనకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

# డీజీపీపై రఘునందన్ వ్యాఖ్యలు

### మండిపడ్డ ఐపీఎస్ అధికారుల సంఘం

**హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజామంటలు):** బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌పై తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ డీజీపీ పై రఘునందన్ చేసిన వ్యాఖ్యలను ఐపీఎస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఎమ్మెల్యే రఘునందన్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు తెలంగాణ ఐపీఎస్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. డీజీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొంది. డీజీపీపై దారుణ పదజాలం ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ రాజ్యాంగాన్ని డీజీపీ అమలు చేస్తున్నారని రఘునందన్ అన్నారు. రఘునందన్?వి బాధ్యతారహితమైన వ్యాఖ్యలని అధికారుల సంఘం తెలిపింది. పోలీసు వ్యవస్థ నైతికతను దెబ్బతీస్తున్నాయని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్‌ను పరామర్శించేందుకు ఈరోజు ఉదయం బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన రఘునందన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో కారణం చెప్పాలని రఘునందన్ ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులు, రఘునందన్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అయితే ప్రివెంటివ్ అరెస్ట్ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అరెస్ట్ ప్రొసీజర్ ఇదేనా? అంటూ బీజేపీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. బండి సంజయ్ అరెస్ట్ విషయంలో డీసీపీని కలిసేందుకు వస్తే అరెస్ట్ చేస్తారా? అంటూ మండిపడ్డారు. మీడియాతో మాట్లాడాక తాను పూర్తిగా పోలీసులకు సహకరిస్తానంటూ చెబుతున్నప్పటికీ వినకుండా బలవంతంగా రఘునందన్‌ను పోలీస్ వాహనంలోకి ఎక్కించేందుకు ప్రయత్నించారు. తన వద్ద తుపాకీ ఉందని...మీ చేష్టల వల్ల మిస్ ఫైర్ అయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నా వినకుండా రఘునందన్‌ను బలవంతంగా వాహనంలోకి ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. అటు మహిళా మోర్చా నేతలపైనా పోలీసులు దురుసుగా వ్యవహరించారు. మహిళలని చూడకుండా ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తారా? అంటూ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ డౌన్ డౌన్... పోలీస్ జులుం నశించాలంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు.



## బండి సంజయ్ అరెస్ట్‌పై

# మండిపడ్డ కిషన్ రెడ్డి

### ఏ అభియోగం కింద అరెస్ట్ చేశారని డిజిపికి ప్రశ్న

**హైదరాబాద్,ఏప్రిల్5 (ప్రజామంటలు):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్, ఆయనపై నమోదైన కేసులపై తీవ్ర దుమారం రేగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మిన్నంటుతున్నాయి. మరోవైపు.. యాదాద్రి జిల్లా బొమ్మల రామారం పోలీస్ స్టేషన్ లో అర్థరాత్రి నుంచి ఉన్న బండి సంజయ్ పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పలు సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలు నమోదు చేశారు. బండి సంజయ్ కుట్ర చేశారని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బండి సంజయ్ పై ఏయే సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారనే వివరాలను మాత్రం పోలీసులు ఇంకా వెల్లడించలేదు. దీనిపై గందరగోళం నెలకొంది. బండి సంజయ్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ కు ఫోన్ చేసి.. మాట్లాడారు. డీజీపీ సైతం ఫోన్‌లో వివరాలు వెల్లడించలేదు. అన్ని వివరాలు తర్వాత ప్రకటిస్తామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత.. బండి సంజయ్ ను ఏప్రిల్ 5వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల సమయంలో.. బొమ్మల రామారం పోలీస్ స్టేషన్ నుంచి.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య వరంగల్ కు తరలిస్తున్నారు.

## అధికార పార్టీ కేసులను ఎదుర్కొంటాం


### తన కుటుంబం కోసం కెసిఆర్ ఎంతకైనా తెగిస్తారు

### బండి సంజయ్‌పై కేసులపై మండిపడ్డ విజయశాంతి

**హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజామంటలు):** బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై బీజేపీ సీనియర్ నాయకురాలు విజయశాంతి మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న కేసులను ధైర్యంగా ఎదుర్కొంటామని బీజేపీ నేత విజయశాంతి అన్నారు. ఇలాంటి చర్యలకు అధికార పార్టీ పాల్పడుతుందనే విషయం తమకు ముందే తెలుసనని ఆమె అన్నారు. గ్రూప్1 లీక్స్, టీఎస్ అక్రమాలు, టెన్త్ పేపర్ లీక్స్.. విషయాలను బయట పెడుతున్నందుకే తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేసుల్లో ఇరికిస్తున్నారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అవుతుందన్న భయంతో ఆ విషయాన్ని డైవర్ట్ చేయడానికే సంజయ్ అరెస్ట్ చేశారని విమర్శించారు. బీజేపీకి పోటీగా బీఆర్ఎస్ వస్తోందన్నారు. ముందు రాష్ట్రంలో గెలిచి.. దేశం వైపు వెళ్ళాలని హితవు పలికారు. ఉదయం నుంచి బిఆర్ఎస్ నేతలు వాడే భాష అత్యంత దరిద్రంగా ఉందన్నారు. మీ భాష మార్చుకోకపోతే.. మీకు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తమ నాయకుడు బండి సంజయ్‌ని ఎలా బయటకు తీసుకురావాలో తమకు తెలుసన్నారు. మీడియాలో ఉన్న వ్యక్తి.. లీడర్స్ దగ్గర ఫోటోలు దిగడం కామన్. ఆ ఫోటోలను చూపించి పెద్ద కుట్రగా చూపించడం బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామా అని అన్నారు. తెలంగాణలో దోచుకున్న డబ్బులను తీసుకెళ్ళి.. ఇతర రాష్ట్రాల విపక్ష పార్టీలను మేపుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను తాను దగ్గరగా చూసానని.. తాను, తన కుటుంబం సేఫ్‌గా ఉండటానికి ఎంతకైనా తెగిస్తారని విజయశాంతి అన్నారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసన తెలిపేందుకు బయలుదేరిన విజయశాంతిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## రేపు జియాగూడలో ఉచిత వైద్య, ఆరోగ్య ఔషధ శిభిరం

**సికింద్రాబాద్ ఏప్రిల్ 05 ( ప్రజామంటలు):** ఈనెల 7 శుక్రవారం హైదరాబాద్ లోని జియాగూడ గోశాల లోని సమర్ధ నారాయణ మహారాజ ఆశ్రమంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ సహకారంతో ఉచిత వైద్య, ఆరోగ్య ఔషధ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ హెల్త్ క్యాంపులో నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ వైద్య నిపుణులు ఈసందర్బంగా క్యాంపుకు వచ్చే వారికి డయాబెటిస్, బీపీ, ఒబేసీటీ, ఈసీజీ, ఫిజియోథెరపీ, హెచ్.జీ పరీక్షలు నిర్వహించి, మందులను ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని జియాగూడ ప్రాంతంలోని ప్రజలు వినియోగించుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.




## బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి నిర్వహించిన హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా టిపిసిసి మెంబర్ కెడం లింగమూర్తి మాట్లాడుతూ కుల వివక్ష పై అంటరానితనంపై ఎన్నో పోరాటాలు చేసి క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పోరాటం చేసిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్ హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, మెంబర్ పచ్చిమట్ల రాధ, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు పున్నసది లావణ్య సింగిల్ విండో డైరెక్టర్ కల్లపెల్లి కావ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జనహృదయనేత బాబు జగ్జీవన్ రామ్

**జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ కార్యాలయంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన జనహృదయనేత అని అని అంటూ కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషిచేసిన మహనీయుడు,దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత,స్వాతంత్ర్యం వచ్చాక మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేసి మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం గడిపిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సూపర్డెంట్ శ్రీధర్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.





## పల్లె పల్లెకు బిజెపి పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** ఈ నెల 6 నుంచి బిజెపి ఆధ్వర్యంలో పల్లె పల్లె బిజెపి భరోసా పోస్టర్ బుధవారం ఓబీసీ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.



జనగామ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఓపిసి జిల్లా అధ్యక్షుడు గుజ్జుల నారాయణ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు బిజెపి పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు సౌడ రమేష్, ఉడుగుల రమేష్ బిజెపి జిల్లా మండల మోర్చా అధ్యక్షులు కార్యదర్శులు బిజెపి జిల్లా నాయకులు పట్టణ నాయకులు పాల్గొన్నారు.


## ఆవాస నిర్మాణానికి ఆర్థిక సాయం

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులో సేవా భారతి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి ఆవాసానికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శివ సుదర్శన్-నీరజ దంపతులు ఆర్థిక సాయం



అందించారు. పికప్ పాయింట్, ఫుడ్ ఛాయస్ సంస్థల అధినేత శివ సుదర్శన్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని ఆవాస నూతన భవన నిర్మాణానికి రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం గత 30 సంవత్సరాలుగా ఉచిత విద్య, వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తూ వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నయన్, ఆవాసం అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఆవాస సహాయ ప్రముఖ్ అంజి తదితరులు ఉన్నారు.

**బీసీ నేత, మెట్ పెల్లి మాజీ శాసన సభ్యులు, కొమిరెడ్డి రాములు బుధవారం ఉదయం అపోలో హాస్పటల్ లో మరణించారు. వారి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ బి.ఎస్. రాములు, రిటైర్డ్ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ ఏ. గంగారెడ్డి**



# పథకం ప్రకారమే "10" పేపర్ లీకేజీ

● **ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బిజెపి అనుబంధ సంఘాల నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పది ప్రశ్న పత్రాల లీకేజీ ల వ్యవహారం పట్ల నిరసనగా జగిత్యాల పట్టణ,మండల బి అర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రెస్ క్లబ్ లో సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నారని విద్యార్థులు, నిరుద్యోగులు బిజెపికి దూరమవుతున్నారన్న ద్వేషంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నాపత్రాలను లీకు చేయిస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నాడని పదో తరగతి పేపర్ లీకేజీ కేవలం బిజెపి చేసిన కుట్రనేననీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అభినందిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరచడమే లక్ష్యంగా బిజెపి పార్టీ కుట్రలకు తెరలేపిందన్నారు. గ్రూప్ వన్ పరీక్షా పత్రాన్ని లీకు సంబందించిన రాజశేఖర్ రెడ్డి బిజెపి ముఖ్య కార్యకర్త అని ఎమ్మెల్యే చెప్పారు. ఉద్యోగ నియామకాలను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం 80 వేల ఉద్యోగాలకు ప్రకటనలు ఇస్తుంటే యువత, నిరుద్యోగులు ఎక్కడ బీజేపీ కి దూరమవుతారో అన్న భయం బిజెపికి పట్టుకొందన్నారు. నిరుద్యోగులను, విద్యార్థులను ప్రభుత్వానికి దూరం చేయాలన్న లక్ష్యంతో బండి సంజయ్ ప్రశ్నపత్రాల లికేజీకి కుట్ర పన్నాడన్నారు. కమలాపూర్లో మైనర్ బాలుర సహకారంతో పరీక్ష ప్రారంభం అయ్యిన తరువాత పేపర్ ను ప్రశాంత్ అనే వ్యక్తి బయటకు తెచ్చి బండి సంజయ్ కు పంపిస్తే సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు. పేపర్ల లీకేజీ లో బిజెపి అనుబంధ ఉపాధ్యాయ సంఘాల పాత్ర కూడా ఉండొచ్చని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి పార్టీ నైతిక విలువలకు తిలోదకాలిచ్చి కేవలం రాజకీయ లబ్ధికోసం విద్యార్థుల, నిరుద్యుగుల జీవితాలతో అడుకొంటుందని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని ఆశిస్తే మీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సంజయ్ సూచించారు. కానీ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి రాజకీయ నాయకులు, ప్రజలు తెలంగాణకు వచ్చి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అలా కాకుండా కేవలం ప్రభుత్వాన్ని అప్రదిష్ట పలు చేయాలన్న లక్ష్యంతో బిజెపి పార్టీ, బండి సంజయ్ లు కుట్రలు పన్నుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం నిజాయితి పరుడైన జనార్దన్ రెడ్డిని టిఎస్పీఎస్సి చైర్మన్ గా నియమించిదన్నారు. 80 వేల ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్లు వేస్తే గ్రూప్ వన్ పేపర్ లీకు చేయించి నిరుద్యోగుల ఆత్మవిశ్వాసాన్ని బిజెపి దెబ్బ తీసిందన్నారు. ఇక లక్షలాది మంది విద్యార్థులు రాసే పదో తరగతి ప్రశ్నపత్రాన్ని పక్కా ప్లాన్ తో లీకు చేయించిన బండి సంజయ్ మళ్ళీ పేపర్ లీకైందని ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్ర చేశాడన్నారు. అలాగే ఎందరో విద్యార్థుల మనసులను గాయపరచడమే కాకుండా తల్లిదండ్రుల ఆశలను దెబ్బతీసేందుకు బండి సంజయ్ కుట్ర చేశాడన్నారు. ఈ సందర్భంగా పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర వ్యాప్తంగా బండి సంజయ్ పై కేసులు పెట్టాలని అప్పుడే ఇలాంటి కుట్రలు మరోసారి జరగవని ఎమ్మెల్యే తల్లిదండ్రులను కోరారు. పేపర్ లీకేజీల కు ఓవైపు పాల్పడుతూనే మరోవైపు బండి సంజయ్ అమాయకుడిలా ప్రభుత్వ అక్రమ అరెస్టులు







అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు, దుర్మార్గపు ఆలోచనలు గతంలో లేవని ఇవన్నీ మానుకోవాలని బిజెపి నాయకులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, బాలే శంకర్, ఆల్లాల ఆనంద్ రావు, వోల్లెం మల్లేశం, దూమాల రాజ్ కుమార్, సందీప్ రావు, పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్, పంబాల రామ్ కుమార్, అడువాల లక్ష్మన్, నారాయణ రెడ్డి, గంగారాం, రాగుల రాజు, అడేపు సత్యం, అసిఫ్, ఆనంద్ రావు, అలిశెట్టి వేణు, శరత్ రావు, రంగు మహేష్, ప్రశాంత్ రావు, శంకర్, ఆరిఫ్, పవన్ గౌడ్, తిరుపతి, సుమన్, రాజు, శ్రీనివాస్, క్రాంతి, అజీజ్, భోగోజీ ముఖేష్ ఖన్నా, మోహన్, నక్క గంగాధర్, రమేష్, సుంకే మహేష్, సంగెపు మహేష్, రాము, అనిల్, భగవాన్ రాజ్, సుంకే మహేష్,ప్రశాంత్, తాజొద్దిన్, నారాయణ, మల్లారెడ్డి, కూతురు శేఖర్, కోటేశ్వర రావు, రామకృష్ణ, పవన్, సురేందర్, భూమన్న,పుల్ల మల్లయ్య, శ్రీనివాస్, పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**భీమదేవరపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి క్రాస్ రోడ్ వద్ద, ములుకనూర్ అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



భారతదేశానికి ఉపప్రధానిగా, కార్మిక, తపాలశాఖ మంత్రిగా సేవలు అందించాలని కొనియాడారు. నాడు బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంటులో దళితులు అభివృద్ధి అయ్యేవరకు రిజర్వేషన్ కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన 116 వ, జయంతిని పూలమాలతో సత్కరించి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జడ్పీటీసి వంగ రవి, స్థానిక సర్పంచ్ సాతూరి స్వాతి నాగరాజు, ఎంపిటిసి సాతూరి రమాదేవి ఆంజనేయులు, అంబేద్కర్ సభాధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా కమిటీ చైర్మన్ పచ్చునూరు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దేగల సారయ్య, ఎలుకపెల్లి శ్రీనివాస్, సదానందం, సురేష్, లింగం మొగిలి, చిరంజీవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



**ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో...**

ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల అశోక్, ఎంపీపీ అనిత రమేష్ యాదవ్, జడ్పిటిసి వంగ రవీందర్, ములుకనూరు సర్పంచ్ మాడుగుల (ప్రెస్) కొమురయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు తూముల సదానందం, చెప్యాల ప్రకాష్, కండె రమేష్, కండె చక్రపాణి, అంబాల చక్రపాణి, కండే సంజీవ్, ఎస్సై మహేందర్, జక్కుల రాజు, బొల్లంపల్లి షెడ్రిక్, తాళ్లపల్లి మధుకర్, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి

● **అర్పించిన బీఆర్ఎస్ నాయకులు**

**ఏప్రిల్ 05 కోహెడ (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ 116వ జయంతి వేడుకలు కోహెడ మండలం స్థానిక అంబెద్కర్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, బీసీ సెల్ జిల్లా నాయకులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి హాజరై బాబూ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, బీహార్లోని వెనుకబడిన దళిత వర్గాల నుంచి వచ్చాడు. వారు బాబుజీగా ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంట్ లో నలబై ఏళ్లపాటు వివిధ శాఖల ల్లో మంత్రి పదవులు నిర్వహించడం తో బాటు ఉప ప్రధాని గా పనిచేశారు. మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కర్ర శ్రీహరి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ



కోహెడ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్ సీనియర్ నాయకులు ఎల్లయ్య లింగారెడ్డి తిరుపతి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల శంకర్, బీసీ సెల్ జిల్లా నాయకులు పిడిశెట్టి రాజు, యూత్ ఉపాధ్యక్షులు తోట రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు, కోహెడ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పెసరు సుధాకర్, చిన్న మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

● **విజయం ఖాయం అన్న ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు**

**కోరుట్ల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** పట్టణంలోని పిబి గార్డెన్స్ లో జరిగిన బీ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతితిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, అతిథులుగా జిల్లా ఇంచార్జ్ కోలేటి దేవేందర్, జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత పాల్గొన్నారు. ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని రాష్ట్ర ప్రజలందరూ సుఖంగా ఉండాల్లన్నదే కేసీర్ ధ్యేయం అని కోరట్ల గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురావేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, అనుసరించాలిసిన అంశాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కోరుట్ల నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురావేయడమే లక్ష్యంగా పనిచేయాలని, కార్యకర్తలే పార్టీకి బలమణి వారిని కాపాడుకోవడం నా భాద్యత అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.... కొట్లాడి సాధించు కున్న రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డం మీది పవన్, దారిశెట్టి రాజేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్జీవన్ రాం ఆశయాలు కొనసాగించాలి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ సేవలో జగ్జీవన్ రాం సేవలను స్మరించుకున్నారు. జగ్జీవన్ రాం బాటలో నడవాలని ఆయన



ఆశయాలు కొనసాగించాలి అన్నారు. జగ్జీవన్ రాం రాజనీతిజ్ఞుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా నిమ్న వర్గాల హక్కుల కోసం పోరాటం చేశారు. కార్మిక శాఖ మంత్రి గా కనీస వేతన చట్టాన్ని తీసుకు వచ్చిన మహనీయుడు అన్నారు. అన్నివర్గాల ప్రజలకు స్ఫూర్తి స్ఫూర్తి ప్రదాత జగ్జీవ న్ రాం అని కొనియాడారు. భారత దేశ సమాతావాది జగ్జీవన్ రాం ఆశయాలను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్ రెడ్డి, గాజుల రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, పిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ చాంద్ పాషా, కౌన్సిలర్ నక్క జీవన్, కమటాల శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, గోపి, బీరం రాజేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి జిల్లా ఎస్పీ నివాళులు

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** దివంగత మాజీ ఉప ప్రధాని శ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కార్ర్యమంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఫోటో కు పుష్పాంజలి తో నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన దేశానికి చేసిన సేవలను మరొకసారి స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించారు.



## 'శివాజీ' కోలుకోవాలని త్రికూటేశ్వర ఆలయంలో పూజలు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ త్వరగా కోలుకోవాలని బుధవారం ముత్తారం గ్రామంలో ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. ముత్తారం త్రికూటేశ్వర స్వామి ఆశీర్వాదంతో శివాజీ సంపూర్ణ ఆరోగ్యంతో బయటికి రావాలని కోరుకున్నట్లు చెప్పారు. సంఘ విద్రోహశక్తుల చేతిలో దాడికి గురై చికిత్స పొందుతున్న శివాజీపైన దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోకిడి మోహన్ రావు, వరుణ్, ఎనుకమూరి భద్రయ్య, కరట్లపల్లి వీరభద్రయ్య పాల్గొన్నారు.



## కోడలిపై సొంత మామ అఘాయిత్యం


**అరెస్ట్ చేసిన పోలీసులు**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** కొడుకు భార్యను కూతురిలా భావించాల్సింది పోయి కోడలిపై కామంతో అసభ్యంగా ప్రవర్తించి, వేధించిన మామను పోలీసులు అరెస్టు చేసిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కాశి తురక కాలనీలో చోటు చేసుకుంది. వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ యాకుబ్ (48) కొడుకు గోరేమియా బతుకుదెరువు కోసం దుభాయికి వెళ్ళాడు. ఇంటివద్ద యాకుబ్, అతని భార్య లాలీబీ, కోడలు, చిన్న పిల్లలు కాశితురుక కాలనీలో నివాసం ఉంటారు. అత్త లాలీబీ సోమవారం ఊరికి వెళ్లగా అదను కోసం చూసిన మామ యాకుబ్ సాయంత్రం కోడలు ఇంట్లో ఒంటరిగా ఉండగా డబ్బులు ఇస్తాను నీ అప్పులు కట్టుకో, నా కోరిక తీర్చు అంటూ కోడలి చెయ్యి పట్టుకొని బలత్కారం చేయబోయాడు. కోడలు అరిచి మొత్తుకోగా, ఆమె చెంపపై చేయితో కొట్టి పారిపోయాడు. ఈ విషయమై కోడలు వంగర పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, విచారణ జరిపిన పోలీసులు సయ్యద్ యాకుబ్ పై బుధవారం కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.



## జిల్లా బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఎంపీ అక్రమ అక్రమ అరెస్టు నేపథ్యంలో స్థానిక బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రానున్న రోజుల్లో బారాస పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్, నియోజకవర్గం కన్వీనర్ చిలుకమరి మదన్మోహన్, కౌన్సిలర్ గుర్రం రాము, బిజెపి జనరల్ సెక్రెటరీ ఆముద రాజు, బిజెపి దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు నక్క జీవన్, జ్ఞానేశ్వర్, అశోక్ లను ముందుస్తుగా పట్టణ పోలీసుల అరెస్ట్ చేశారు.

# పాలకులు అందరూ దానకర్ణులే!

దేశం లేదా రాష్ట్రాల్లో మౌళిక వసతులు పెంచి, ప్రజల జీవన ప్రమాణాలకు అనుగుణంగా విద్యా వైద్యంతో పాటు ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సిన పాలకులు తాత్కాలిక ఉపశమనం కలిగించే లేపనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజలు కష్టపడి పన్నుల రూపంలో కట్టిన డ్బబులను పందేరం చేస్తూ..దానకర్ణుల్లా పోజులు కొడుతున్నారు. ఇలా దుబరా చేస్తున్న నాయకులను నిలదీయాల్సిందే. పథకాల పేర్లు సమా పందేరాల మొత్తానికి జవాబుదారీగా ఉండేలా చట్టాలు తీసుకుని రావాల్సి ఉంది. లేకుంటే పందేరాలు చేయడమే పాలనగా చంకలు గుద్దుకుంటున్నారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లోఇలా పథకాలు వెల్లువలా ప్రవహిస్తున్నాయి. డబ్బులను పందేరం చేయకుండా నిరోధించే వ్యవస్థ ఏదీ మనదగ్గర లేకపోవడంతో పన్నులు బాదడం.. పథకాలు పెట్టడం అన్నచందంగా పాలన సాగుతోంది. పాకులకు పథకాలు మానస పుత్రికలు... ఒక్కో పథకంతో ఒక్కో వర్గాన్ని ఆకట్టుకోవడం ద్వారా ఓట్లు రాల్చే చెట్లలాగా వాటిని పెంచి పోషిస్తారు. ప్రజలలో ఆశలు పుట్టించడం వల్ల అవి నెరవేర్చకపోతే వ్యూహం బెడిసి కొట్టే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు కేంద ప్రభుత్వం విధిస్తున్న షరతుల వల్ల ఎడాపెడా అప్పులు చేయడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపడతారన్నదే ముఖ్యం. ఇందుకు ఇందిరాగాంధీ హయాలో మొదలైన పథకాల వడ్డింపులు ఇప్పుడు నిరంతరాయంగా సాగుతున్నాయి. వీటికి మోడీ కూడా అతీతుడేం కాదు. వీటికి అభివృద్ధి ముసుగు వేసి ఓట్లను దండుకునే వేటలో ఒకిరిని మించి ఒకరు పందేరాలు చేస్తున్నారు. ఖజానాను గుల్ల చేస్తున్నారు. పన్నులు కట్టేవారు కొందరయితే ..వాటిని అనుభవించేవారు మరికొందరు అన్నట్లుగా పాలన తయారయ్యింది. పాలకులు కూడా ఇష్టాను సారంగా ప్రజల డబ్బును వృధాగా దుబారా చేస్తున్నాయి. ఎపిలో అయితే సిఎం జగన్ చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల పేరుతో డబ్బులు దోచి పెడుతున్నారు. ఎన్నికలనగానే ఈ పథకాలను చూపుతూ.. ఇదే అభివృద్ధిగా ప్రచారం చేస్తున్నారు. ప్రజలు వీటిపట్ల అప్రమత్తంగా లేకుంటే దేశంలో అభివృద్ధి కుంటుపడి అప్పులు మాత్రమే మిగలగలవు. బాబూ జగ్జీవన్రామ్, అంబేద్కర్ బాటలో నడుస్తున్నామని చెప్పి తెలంగాణలో దళితులకు తీసుకుని వచ్చిన దళితబంధు కేవలం డబ్బుల పంపిణీ పథకంగా చూడాల్సిందే. నిజానికి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించి, ఇల్లు కట్టించి ఉన్నతంగా తీర్చిదిద్దేలా చేస్తే ఈ దుబారా అవసరం వచ్చేది కాదు. కానీ ఇక్కడ ఓట్లు కూడా రాల్చుకోవాలి కనుక నేరుగా డబ్బులు వెదజల్లే పథకంగా రూపుదిద్దుకుంటోంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ అంటరానితనం, రెండు గ్లాసుల విధానం అమల్లో ఉంది. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. వారిని ఆర్థికంగా గుప్పిట్లో



పెట్టుకున్న సమాజం చిన్నచూపు చూస్తోంది. ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రభుత్వ ప్రాధాన్యాలు మారి పోతుంటాయి. దళితబంధు పథకం గురించి కేసీఆర్ అద్భుతమని చెబుతున్నారు. దేశం మొత్తం అమలు చేయాలని అంటున్నారు. దళితులకు మంచి జరుగుతోందని చెప్పి పథకాల పేరుతో డబ్బులను పందేరం చేస్తే ..అభివృద్ధికాదు కదా.. ఖజానా గుల్ల కాగలదు. నిజంగా దళితాభివృద్ధి అంటే వారిని సమాజంలో ఉన్నతంగా నిలిపేలా కార్యాక్రమాలు చేపట్టాలి.. దళితుల స్థితిగతులపై అధ్యయనం చేయాలి. రాజకీయ ప్రయోజనం పొందడం కోసమే దళితబంధు పథకం అమలు చేస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినందున ఇందులో చిత్తశుద్ధి లేదు. దళితబంధుతో పాటు, గిరిజన బంధు, మైనార్టీ బంధు కావాలన్న నినాదాలను తెరపైకి తెచ్చి ఆయా వర్గాలను రెచ్చగొడుతున్నాయి. రాజకీయ లబ్ది కోసం కేసీఆర్ ఆవిష్కరించిన దళితబంధు పథకం ఎంతమందిని ఉద్దరిస్తుందన్నది కాలమే చెబుతుంది. ప్రజల ఖాతాల్లో జగన్ నేరుగా డబ్బులు వేస్తున్నారు. బటన్ నొక్కడం..డబ్బులు పంచడం అన్నది జరగుతోంది. ఇలా గతంలో చంద్రబాబుచేశారా అని నిలదీస్తున్నారు. నిజానికి దేశంలో దళితుల పరిస్థితి దారుణంగా ఉంది. వారికి ఉద్యోగ,ఉపాధి, విద్యలో ప్రాధాన్యం ఇవ్వాలి. దళితులు ఆర్థికంగా,సామాజికంగా, విద్యా పరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. అయితే పథకాల బడ్జెట్ లెక్కలు మారుతున్నాయి. బడ్జెట్ను మించి హామీలు గుప్పిస్తున్నారు. దీంతో రానురాను ఇవి మోయలేని భారంగా మారనున్నాయి. అలాగే అన్ని కులాలు, వర్గాల వారు తమకో ..అంటూ రాగం తీస్తున్నారు. ఈ క్రమంలో ఈ పథకాలు భస్మాసుర హస్తం కానున్నాయి. కులాల కుంపట్లు రాజుకునే ప్రమాదం ఉందని పలువర్గాలు ఆందోళన చెందుతున్నాయి. అదే సమయంలో దళితబంధు తరహాలో తమకు కూడా ఇటువంటి పథకం అమలు చేయాలని సమాజంలోని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు మొదలయ్యాయి. దళితబంధు కింద ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం నుంచి పది లక్షల రూపాయల చొప్పున పంచిపెట్టనున్నందున తమకు కూడా అలాగే ఇవ్వాలని దళితులందరూ కోరుతున్నారు. బీసీలు, ఆదివాసీలు కోరడం మొదలైంది. ఇది ఎక్కడి వరకు దారితీస్తుందో తెలియదు. ఈ పథకం ఫలాలు తమకు ఎప్పుడు అందుతాయోనని మిగతా నియోజకవర్గాలకు చెందిన దళితులు అప్పుడే డిమాండ్లు పెట్టారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలు కూడా వారిని ఎగదోస్తూనే ఉంటాయని గుర్తించాలి. లబ్దిదారుల ఎంపికలో న్యాయం జరగడం లేదని అప్పుడే రభస జరగడాన్ని చూశాం. అదే సమయంలో దళితులు మాత్రమే ఓటర్లా? మేం కాదా? అని బీసీలు, ఇతర వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పథకాలు నిజంగానే భస్మాసుర హస్తంలా తయారవుతాయనడంలో సందేహం లేదు. కేసీఆర్ సదుద్దేశ్యం తోనే దళితబంధును ప్రవేశపెట్టినా అది విపరీత పరిణామాలకు దారితీసే ప్రమాదం కూడా పొంచి ఉంది. దళితబంధు గురించి ఎంత గొప్పగా చెప్పుకొంటున్నప్పటికీ, దళిత నాయకులతో ప్రకటనలు చేయిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కడానికి సమయం పడుతుంది.

అలాగే అనవసరంగా పందేరాల ద్వారా తేనెతుట్టెను కదిపినట్లుగానే భావించాలి. ఈ క్రమంలో పథకాలపై నియంత్రణ తీసుకుని రావాల్సి ఉంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## గుడ్డి నమ్మకం

సాంబయ్య సైకిల్ మీద ఊరూరూ తిరుగుతూ బట్టలు అమ్మేవాడు. అలా వ్యాపారంలో మెళకువలు తెలుసుకున్నాడు. పైసా పైసా కూడ బెట్టిన డబ్బుతో నేలకొండపల్లి కూడలిలో బట్టల దుకాణం తెరిచాడు. చౌకగా నాణ్యమైన బట్టలు అమ్ముతుండడం వల్ల ఎక్కువ మంది సాంబయ్య




దుకాణంలోనే బట్టలు కనేవారు. దాంతో వ్యాపారం కొద్ది రోజుల్లోనే బాగా అభివృద్ధి చెందింది.

సాంబయ్య దుకాణం తెరిచినప్పటి నుండి భూపతి వ్యాపారం పడిపోయింది. బట్టలు కొనేవాళ్ళు లేక ఈగలు తోలుకుంటూ కూర్చోవలసి వచ్చింది. ఏటా పెరుగుతున్న నష్టాలు భూపతికి ఆవేదన మిగిల్చాయి. ఈ స్థితికి కారణమైన సాంబయ్య వ్యాపారాన్ని ఎలాగైనా దెబ్బతీయాలనుకున్నాడు. అదును కోసం ఎదురు చూడ సాగాడు.

నమ్మకానికి, నాణ్యతకు సాంబయ్య దుకాణం మారుపేరైంది. తండోప తండాలుగా వస్తున్న జనానికి బట్టలు చూపించి, బేరం చేయడం సాంబయ్య ఒక్కడి వల్ల కావట్లేదు. అందుకోసం ఓ పని వాణ్ణి పెట్టుకోవాలనుకున్నాడు. అణుకువగా ఉంటూ, నమ్మకంగా పనిచేసే వ్యక్తికోసం వెతుకసాగాడు. ఇదే విషయాన్ని పరిచయస్తుడైన నారాయణతో కూడా చెప్పాడు.

ఈ విషయం భూపతికి తెలిసింది. ఈ అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలనుకున్నాడు. తనకు నమ్మిన బంటైన గుమస్తా గురునాథాన్ని సాంబయ్య దగ్గరకు ఉద్యోగం కోసం పంపాడు. సాంబయ్య వ్యాపార రహస్యాలను ఎప్పటికప్పుడు తెలియ జేయమని చెప్పి డబ్బు కూడా ఇచ్చాడు.

సాంబయ్య ముందు గురునాథం ఎంతో విధేయత నటించాడు. తాను చాలా పేదవాడినని, తల్లి దండ్రులకు ఒక్క పూటకూడా తిండి పెట్టలేని స్థితిలో ఉన్నానని కన్నీరు కార్చాడు.

గురునాథం మాటలకు సాంబయ్య మనసు కరిగి పోయింది. తనకు అవసరమైన సమయంలో నమ్మకస్తుడైన పనివాడు దొరికాడని సంతోషించాడు. వెంటనే గురునాథాన్ని పనిలోకి తీసుకున్నాడు. కొన్నాళ్ళ తరువాత వ్యాపార రహస్యాలన్నీ చెప్పి, వ్యాపార అభివృద్ధికి తాను తయారు చేసుకున్న భవిష్యత్ ప్రణాళికను గురునాథం ముందు ఉంచాడు.

నెల తిరక్కుండానే భూపతి దుకాణంలో సాంబయ్య భవిష్యత్ ప్రణాళిక ఆచరణలోకి వచ్చింది. అతని వ్యాపారం వృద్ధి చెందింది. ఇదంతా చూసి సాంబయ్య ఆశ్చర్యపోయాడు. అమ్మకాలు పడిపోయి, లాభాల కొండ నుండి అప్పుల ఊబిలోకి జారి పోవడం చకచకా జరిగిపోయింది.

సాంబయ్య దగ్గర పనికి కుదిరిన గురునాథం ఇప్పుడు భూపతి పంచన చేరాడు. అప్పటికిగాని సాంబయ్యకు అసలు విషయం అర్థం కాలేదు. కొత్తగా వచ్చినవాడి మాయమాటలు విని, పూర్వాపరాలు విచారించకుండా గుడ్డిగా నమ్మి మోసపోయినందుకు తనను తానే నిందించుకున్నాడు. కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో నిర్మించుకున్న దుకాణం, ఇల్లు, అప్పుల వాళ్ళ పాలయ్యాయి. ఇంకా తీర్చాల్సిన అప్పులు మిగిలే ఉన్నాయి. వాటిని తీర్చడం కోసం మళ్ళీ సైకిల్ మీద బట్టల మూట కట్టుకొని ఊళ్ళోకి బయలు దేరాడు సాంబయ్య. అప్పటి నుండి ఎవరినీ గుడ్డిగా నమ్మకుండా వ్యాపారం చేయసాగాడు. అనతి కాలంలోనే సాంబయ్య అదే నేలకొండపల్లి కూడలిలో దుకాణం తెరచి వ్యాపారాన్ని భూపతి పశ్చాత్తాపం చెందేవిధంగా అభివృద్ధి చేశాడు.

– డా.పోతగాని సత్యనారాయణ,
ఖమ్మం, 9441083763

# ఆధునిక హైదరాబాద్ వాస్తుశిల్పి 7వ నిజాం

మీర్ ఉస్మాన్ అలీఖాన్...భాగ్యనగరంలో విడదీయరాని బంధం, సంబంధం, అనుబంధం ఉన్న పాలకుడు. కొందరు ఆయనను ద్వేషించినా, మరి కొందరు ప్రేమించినా, ఆయన హైదరాబాద్ అభివృద్ధికి చేసిన కృషిని అందరూ అభినందించక తప్పదు. కొందరు ఆయన్ను సంకుచిత మనస్తత్వం గలిగిన, కొందరు మతతత్వం గలిగిన పాలకునిగా, మరికొందరు అతన్ని దుర్మార్గుడు అని భావించినా,



ఆధునిక హైదరాబాద్ వాస్తుశిల్పిగా, నిర్మాతగా ఆయన జ్ఞాపకం ఉండక మానదు. ప్రణాళికా బద్ధమైన నగరాన్ని అభివృద్ధి చేయడంలో తన దృష్టిని అమోఘం. కృషి అనన్య సామాన్యం. హైదరాబాద్కు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కట్టెదుట కనిపించే ఆయన పోషించిన పాత్రను ఎవ్వరూ కాదన లేని వాస్తవం.

ఉస్మాన్ ఆలీ ఖాన్ (ఏప్రిల్ 6, 1886 – ఫిబ్రవరి 24, 1967) మహబూబ్ ఆలీ ఖాన్ రెండవ కుమారుడు. క్రీ.శ. 1911లో నిజాం మరణించడంతో ఏడవ అసఫ్ జా బిరుదుతో నైజాం పదవిని అలంకరించాడు. ఈయనే అసఫ్ జాహీ పాలకులలో చివరివాడు. పూర్తి పేరు " ఫతే జంగ్ నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అసఫ్ ఝా. టైమ్ పత్రిక 1937 సంవత్సరం నిజాంను ప్రపంచంలోని అత్యంత ధనవంతునిగా ప్రచురించింది.1947 ఆగస్టు 15న భారత దేశం స్వాతంత్ర్యం పొందిన అనంతరం హైదరాబాదును స్వతంత్ర రాజ్యం చేయడానికి నిజాం ప్రయత్నించగా, నిజాంతో అనేక సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం చివరకు సెప్టెంబరు 13, 1948న ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య జరిపి హైదరాబాదు సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసింది. 1956లో జరిగిన భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వలన నిజాం రాజ ప్రముఖ్ పదవి కోల్పోయాడు. ఆయన 1967 సంవత్సర ఫిబ్రవరి 24 తేదీన మరణించాడు.

జమిందార్లు, చిన్న గడీదారులు, దొరలు, తాబేదారులు, నిజాం నవాబుకు కప్పం చెలించే వారు కప్పం ద్వారా వచ్చిన ఆదాయంతో ఎన్నో కట్టడాలు నిజాం నవాబులు నిర్మించారు. అలా నిర్మించిన వాటిల్లో పేర్కొన తగినవి...చిరాన్ ప్యాలెస్... హైదరాబాదు లోని కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ వనంలో 1940లో నిర్మించబడిన చిరాన్ ప్యాలెస్, 400 ఎకరాల్లో విస్తరించి ఉంది.తెలంగాణ హైకోర్టు...1920, ఏప్రిల్ 20న తెలంగాణ హైకోర్టు ప్రారంభించ బడింది. రాజ్భవన్... సోమాజీగూడ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనం ఈ రాజ్భవన్. ఇది రాష్ట్ర గవర్నరు అధికారిక నివాసంగా ఉపయోగ పడుతుంది. ఆజా ఖానా ఎ జెహ్రా... మూసీ నది తీరంలో ఆజా ఖానా ఎ జెహ్రా అనే ప్రార్థన మందిరం ఉంది.

నిజాం సాగర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 1918 వ సంవత్సరంలో స్థాపించబడింది. ఇది భారతదేశంలో అతిపెద్ద విశ్వవిద్యాలయాలలో ఒకటిగ్. ప్రాథమిక విద్య తప్పనిసరి చేసింది, పేదలకు ఉచితంగా విద్య అందించారు. సిర్పూరు పేపరు మిల్స్, బోధన్ చక్కెర ఫాక్టరీ, అజంజాహీ నూలు మిల్లులు, చార్మినార్ సిగరెట్ ఫాక్టరీ మొదలైన కర్మాగారాలు నెలకొల్ప బడినవి. నిజాం స్టేట్ రైల్వే నెలకొల్ప బడింది.

1965 లో, నిజాం భారత్ చైనా యుద్ధం 1962 సమయంలో 5000 కిలోల బంగారంన్ని యుద్ధ నిధికి అందించాడు. నిజాం హిందువులు, ముస్లింలను తన రెండు కళ్ళుగా భావించి, అనేక దేవాలయాల పురోగతి కోసం అనేక సార్లు బంగారు, డబ్బుని విరాళంగా ఇచ్చాడు. నిం రాష్ట్ర రికార్డును పరిశీలిస్తే, మీర్ ఉస్మాన్ అలీఖాన్ 82,825లను యద్గిర్గుట్ట్ ఆలయానికి, 50,000 రూపాయల భద్రాచలం ఆలయం, 80 వేల రూపాయలకు తిరుపతి వెంకటేశ్వర ఆలయానికి దానం చేశాడని తెలుస్తున్నది.

1932 సంవత్సరంలో, భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (పూణే), హిందూ "మహాభారతం" సంకలనం మరియు ప్రచురణకు, అలాగే "నిజాం గెస్ట్ హౌస్" గా పిలువబడే అతిథికి 50,000 రూపాయలు అందించినట్లు పేర్కొన బడింది.మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1967 ఫిబ్రవరి 24 న కింగ్ కోఠి ప్యాలెస్లో మరణించాడు.

నిజాం అంత్యక్రియల ఘట్టం భారత చరిత్రలోనే అతి పెద్దదిగా, 10 మిలియన్ ప్రజలు నిజాం ఊరేగింపులో పాల్గొన్నట్లు భావించబడుతున్నది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# పేర్లు మార్పు - చైనా కొత్త ఆగడం..

మన దేశంలో నౌకా, రక్షణ రహస్యాలను తెలుసుకోవ డానికి చైనా సరికొత్త యత్నాలను ప్రారంభించింది. అండమాన్ సమీపంలోకి నిఘా నౌకల పేరిట గూఢచార నౌకలను పంపుతోంది. అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాలు భారత్తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాల ను చేసుకోవడం చైనాకు కంటగింపుగా ఉంది. వీటిని నిలువరించాలంటే భారత్ని దెబ్బకొట్టాలన్నది చైనా వ్యూహం. అందులో భాగంగానే మలక్కా జలసంధి సమీ పంలో ఉన్న అండమాన్ సమీపంలో భారత్కి చెందిన త్రివిధ దళాల కమాండ్ చైనాకు ఇబ్బంది కరంగా పరిణ మించింది. మలక్కా జలసంధి మీదుగా ఏటా 60వేల నౌకలు హిందూ మహాసముద్రం నుంచి పసిఫిక్ మహా సముద్రంలోకి వెళ్తాయి.ప్రపంచ వాణిజ్యంలో 40 శాతం వాణిజ్యం ఈ ప్రాంతం మీదుగానే సాగుతోంది. దక్షిణ చైనా




సముద్రంలో దీవులను సొంతం చేసుకోవడా నికి చైనా ఇప్పటికే పన్నాగాలు చేస్తోంది. వీటిని వియ త్నాం, తదితర దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పుడు దక్షిణ చైనాసముద్రం, హిందూ మహాసముద్రంలోని 33 ప్రాంతాలకు సర్వే నౌకలను పంపాలని చైనా నిర్ణ యించిం ది. నిజానికి ఇవి సర్వే నౌకలు కావు. గూఢచర్యం నెరిపే నౌకలు. శ్రీలంక సమీపంలోకి ఇలాంటి తన నౌకను చైనా ఆ మధ్య అక్కడి సమాచారాన్ని సేకరించేందుకు పంపిం ది.

నిజానికి చైనా గుప్పిట్లో శ్రీలంక ఉన్నందున అక్కడ కొత్తగా సమాచారాన్ని సేకరించేందుకు ఏమీ లేదు. శ్రీలంకకు దగ్గరలో ఉన్న భారత్ రక్షణ రహస్యాలను తెలుసుకోవడానికే చైనా ఈ నౌకను పంపిందన్న వార్తలు అప్పట్లో వచ్చాయి. పసిఫిక్ మహాసముద్రంలో చైనా ఎంపిక చేసిన సర్వే పాయింట్లు ఆరు అమెరికా స్థావరాల కు సమీపంలో ఉన్నాయి. అమెరికా స్థావరాల నుంచి రహస్య సమాచారాన్ని సేకరించేందుకు ఈ ఆరు సర్వే పాయింట్లను చైనా ఎంపిక చేసింది. చైనాకు వ్యతిరేకంగా అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్లు కలిసి క్వాడ్ కూటమిని ఏర్పాటు చేసినప్పటి నుంచి చైనాకు కలవరం బయలుదేరింది. క్వాడ్ కూటమి వల్ల తమ ఉనికికి ముప్పు వస్తుందని చైనా కలవర పడుతోంది.నిజానికి చైనా పోకడలకు అడ్డు వేయడం కోసమే ఈ కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది.క్వాడ్ కూటమి గురించి అమెరికా విదేశాంగ మంత్రి,ఇతర నాయకులు పదే పదే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్వాడ్ కూటమి వల్ల చైనా నౌకా పాటవం బలహీనపడుతుంది.ఈ కూటమి లోని దేశాల నౌకాదళాలు జరిపే విన్యాసాల కారణంగా చైనానౌకలు యథేచ్ఛగా సంచరించడానికి వీలుండదు. చైనా గూఢచర్యం నేలమీద, నింగిలోనూ సాగుతున్నది. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులలో చైనా కొత్తగా నిర్మాణాలు ప్రారంభించింది. తవాంగ్ ప్రాంతం తమ దేశంలో అంతర్భాగమని చైనా వాదిస్తోంది. తవాం గ్ని కలిపేసుకునేందుకు చైనాఅరుణాచల్లో అంతర్భాగాలుగా ఉన్న ప్రదేశాలకు కొత్త పేర్లు పెడుతోంది.నిజానికి పదేళ్ళ క్రితమే అరుణాచల్లోని 15 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టింది. ఈ ప్రాంతాలను టిబెట్ దక్షిణ ప్రాంతంగా పిలుచుకోవడానికి ఈ పేర్ల మార్పిడి తతంగాన్ని సాగిస్తోంది. అయితే, ఇక్కడి ప్రజలు ఇందుకు అంగీకరించడం లేదు. ఎంతో కాలంగా తాము పిలుచుకుంటున్న పేర్లకు బదు లు కొత్త పేర్లు పెట్టడాన్ని వారు ఆక్షేపిస్తున్నారు. అరుణా చల్ ప్రదేశ్లో భారత్ తరఫున మంత్రులు, అధికారులు ఎవరు పర్యటనలు జరిపినా చైనా ఆక్షేపణ తెలుపుతోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్లో అంతర్భాగమని మన విదేశాంగ శాఖ ఎన్నిసార్లు స్పష్టం చేసినా లక్ష్య పెట్టడం లేదు.


తాజాగా చైనా అక్కడ రెండు జనావాస ప్రాంతాలు, రెండు నదులకు కొత్త పేర్లతో కూడిన జాబితాను చైనా విడుదల చేసింది. ఈ ప్రాంతాలను టిబెట్ ద క్షిణ భాగం అని పిలిపించుకోవడానికి చేస్తున్న పన్నాగాన్నిమన దేశం తీవ్రంగా ఖండించింది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందం బాగ్చీ చైనా యత్నాలను తీవ్రంగా ఖండించారు. అరుణాచల్ ప్రదేశ్ని భారత్ అంతర్భాగం గా యావత్ ప్రపంచం గుర్తిస్తున్నవేళ చైనా చేస్తున్న జిమ్మిక్కులు చౌకబారుగా ఉన్నాయని భారత్ స్పష్టం చేసింది. అమెరికాతో భారత్ సన్నిహితంగా ఉండటం వల్ల పొరుగుదేశాలతో భారత్ పోరును కొని తెచ్చుకుం టోందన్న వ్యాఖ్య ఆ మధ్య చైనా నాయకుడు ఒకరు చేశా రు. 2017లో దలైలామా అరుణాచల్ ప్రదేశ్ పర్యటన తర్వాత చైనా అక్కడ ఆరు ప్రాంతాల పేర్లను మార్చేసిం ది. దీనిపై అప్పట్లో భారత ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. అయితే, ప్రామాణిక అధికారిక పేర్లు అని చైనా తన చర్యలను సమర్థించుకుంటూ వస్తోంది.2021లో కూడా చైనా ఆరు ప్రాంతాల పేర్లు మార్చేసింది. ఇప్పుడు తాజాగా ఆరు ప్రాంతాలతో పాటు రెండు నదుల పేర్లను మార్చేసింది. దీనిపై కూడా మన దేశం అభ్యంతరాన్ని తెలిపింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు అరుణాచల్లో అంతర్భాగాలు కాకపోవని మన విదేశాం గ శాఖ స్పష్టం చేసింది. ఈ అంశంపై దౌత్యస్థాయిలో ప్రస్తావించి నిరసన తెలుపుతామన్నారు.

# పెట్రో ధరలు తగ్గవా?

పేదల రక్తం పీలుస్తున్న పెట్రోల్, డీజెల్ రేట్లు దిగివచ్చే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. దేశ జనాభాలో 27.5 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన పడరాని పాట్లు పడుతున్నారు. అంటే 38 కోట్ల మంది నిరుపేదరికంలో మగ్గుతున్నారు. రవాణా ఛార్జీలను పెంచి వేస్తున్న అధిక ఇంధన ధరలు వీరి జీవితాలతో ఆడుకొంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలను బట్టి దేశంలో డీజెల్, పెట్రోల్ ధరలను ఎప్పటికప్పుడు సవరించాలనే విధానాన్ని చేపట్టిన కేంద్రం 2022 మే నెల నుంచి వీటి ధరల్లో ఎటువంటి మార్పు తీసుకురాలేదు. అప్పుడు మాత్రం పెట్రోల్పై లీటరు వద్ద రూ. 8, డీజెల్పై రూ. 6 తగ్గించారు. ఆ తర్వాత ఆ ఊసే లేదు. శుక్రవారం నాడు ఢిల్లీలో డీజెల్ ధర లీటరు రూ. 96.72 కాగా, చెన్నైలో రూ. 102.6, కోల్కతాలో రూ.106, ముంబైలో రూ. 111.3. అలాగే పెట్రోల్ ధరలు ఢిల్లీలో రూ. 96.72 కాగా, కోల్కతాలో రూ. 106.03, ముంబైలో రూ. 106.31, చెన్నైలో రూ.102, మొత్తమ్మీద రెండు ఇంధనాల ధరలు లీటరు వద్ద వంద రూపాయలకు అటు ఇటుగా కొండెక్కి కూచున్నాయి.

ఇప్పటికి 11 మాసాలుగా మండు వేసవి మాదిరిగా ప్రజల నెత్తిన నాట్యం చేస్తున్న ఈ ధరలు ఇప్పట్లో తగ్గే సూచనలైతే లేవు. ఎందుకు ఇలా జరుగుతున్నది? గత్యంతరం లేని పరిస్థితే ఇందుకు కారణమా? తగ్గించే అవకాశాలున్నప్పటికీ ఆ పని చేసి 140 కోట్ల మంది ప్రజలకు ఊరట కలిగించాలనే సదుద్దేశం ప్రధాని మోడీకి లేనందువల్లనా? తరచి చూస్తే రెండోదే నిజమని తేలుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర బ్యారెల్ 77 డాలర్లుగా వుంది. ఇది వాస్తవానికి అధిక ధర కాదు. గతంలో 100 డాలర్లు దాటిపోయిన సందర్భాలున్నాయి. పైపెచ్చు ప్రపంచంలోని అనేక దేశాలకు లేని ఒక గొప్ప సౌకర్యాన్ని భారత దేశం అనుభవిస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన 2022 ఫిబ్రవరి నుంచి రష్యా నుంచి చవకగా క్రూడాయిల్ను కొనుగోలు చేసే అవకాశం మనకు కలిగింది. రష్యాకు గుణపాఠం చెప్పి తమ దారికి రప్పించుకోడానికి అమెరికా, యూరపు దేశాలు అక్కడి నుంచి కొనుగోలు చేసే క్రూడాయిల్ ధరను బ్యారెల్ 60 డాలర్ల వద్ద స్తంభింప చేశాయి. అలాగే రష్యన్ ఆయిల్ను ఇతర దేశాలకు తీసుకుపోయే నౌకలు అందుబాటులో లేకుండా చేశాయి. నౌకలకు బీమా సౌకర్యం లభించకుండా అడ్డుకొన్నాయి.

రష్యా ఆదాయంలో సగం ఆయిల్ మీదనే వస్తుంది. ఆయిల్ ఎగుమతులు చేయకపోతే దానికి ప్రాణం ఆడదు. అందుచేత చవకగానైనా చైనా, ఇండియా వంటి దేశాలకు రష్యా తన ఆయిల్ను విక్రయిస్తున్నది. యుద్ధానికి ముందు రష్యా నుంచి అతి తక్కువ కిమ్మత్తు ఆయిల్ను కొనుగోలు చేసిన ఇండియా ఆ తర్వాత భారీ మొత్తంలో దిగుమతి చేసుకోడం ప్రారంభించింది. అంతకు ముందరి కంటే పది, పదిహేను రెట్లు ఎక్కువగా రష్యన్ ఆయిల్ను భారత్ దిగుమతి చేసుకొంటున్నట్టు సమాచారం. 2022 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు గల ఏడు మాసాల్లోనే రష్యన్ ఆయిల్ కోసం ఇండియా 20 బిలియన్ డాలర్లు చెల్లించింది. ఇలా అతి తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్ను దేశంలో ప్రజలకు చవకగా కేంద్రం ఎందుకు సరఫరా చేయడం లేదు? ఈ ప్రశ్నకు సమాధానం కోసం వెతికితే రష్యా నుంచి వస్తున్న చవక ఆయిల్లో ముప్పావు వంతు రిలయెన్స్, రష్యా ఆశీస్సులున్న నయారా ఎనర్జీ సంస్థలే కొనుగోలు చేస్తున్నాయని వెల్లడైంది. ఈ కంపెనీలు రష్యా నుంచి తక్కువ ధరకు కొంటున్న క్రూడాయిల్ను శుద్ధి చేసి యూరపు దేశాలకు అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నాయి. రిలయెన్స్ తాను కొనుగోలు చేస్తున్న మొత్తం ఆయిల్లో మూడింట ఒక వంతు రష్యా నుంచి పొందుతున్నది. రష్యా నుంచి నేరుగా ఆయిల్



కొనుగోలును బంద్ చేసిన యూరపు దేశాలు దొడ్డి దారిలో ఇలా దానిని కొనుగోలు చేస్తుండడం గమనించవలసిన విషయం. దేశంలో ప్రజలకు 90% పెట్రోల్, డీజెల్ సరఫరా చేసే పబ్లిక్ రంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందూస్తాన్ పెట్రోలియం సంస్థలు అతి తక్కువ కిమ్మత్తు రష్యన్ ఆయిల్ మాత్రమే దిగుమతి చేసుకోగలుగుతున్నాయి. ఇదేమి చిత్రమని అడిగితే రష్యన్ ఆయిల్తో లాభపడుతున్న ప్రైవేటు కంపెనీల నుంచి అదనపు పన్నును వసూలు చేస్తున్నామని కేంద్రం చెబుతున్నది. పన్ను ఆదాయం కక్కుర్తితో ప్రజలను అధిక ఇంధన ధరల మంటల్లో మలమలమాడ్చడం ఏ రకమైన ప్రజా సేవ అని కేంద్రాన్ని నిలదీయవలసి వుంది. దీనిని బట్టి చూసినప్పుడు పబ్లిక్ రంగ చమురు సంస్థల పాత బకాయిలు తీర్చడం కోసం ప్రజల నుంచి అధిక ధరలను వసూలు చేయక తప్పడం లేదని గతంలో చెప్పిన కారణం బూటకమేనని స్పష్టపడుతున్నది. రాకరాక వచ్చిన రష్యన్ చవక ఆయిల్ అవకాశాన్ని దేశ ప్రజలకు మేలు చేయడం కోసం కాకుండా కార్పొరేట్లకు సేవ చేయడం కోసం దుర్వినియోగం చేయడం కంటే జనద్రోహం వేరే ఏముంటుంది?

# బీసీ నేత, మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)
సర్పంచుగా గెలుపొందారు. 1981లో జరిగిన మెట్పల్లి పంచాయతీ సమితి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. 1983లో తొలిసారిగా మెట్పల్లి శాసన సభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి అప్పటి మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి వర్ధినేని వెంకటేశ్వరరావు చేతులో ఓటమి పాలయ్యారు. 1985 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో మేనక గాంధీ న్యాయకత్వంలోని సంజయి విచార్ మంచ్ తరుపున పోటీ చేసి బీజేపీ అభ్యర్థి చెన్నమనేని విద్యాసాగర్ రావుపై స్వల్ప ఓట్లు తేడా తో ఓటమి చెందారు. 1989లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించ లేకపోయారు.

1998 మెట్పల్లి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో కొమిరెడ్డి రాములు తన సతీమణి కొమిరెడ్డి జ్యోతి దేవిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో జనత పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి (రైతు నాగలి) 5000 ఓట్ల మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టాలన్న తన చిరకాల కోరికను నెరవేర్చుకున్నారు. శాసన సభలో జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గా కొనసాగుతూనే మరోవైపు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ అనుబంధ సభ్యుడిగా కూడా కొనసాగుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని నగరబాట కార్యక్రమం కోసం మెట్పల్లి పట్టణానికి రప్పించి గ్రామపంచాయతీగా ఉన్న మెట్పల్లి పట్టణాన్ని పురపాలక

**మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్.**

కొమిరెడ్డి రాములు గారి మృతికి గల కారణాలను ఎమ్మెల్యే విద్యా సాగర్రావు గారికి ఫోన్ చేసి అడిగి తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

సంఘంగా ఆప్ గ్రేడ్ చేయించిన ఘనత కొమిరెడ్డి రాములుకే దక్కుతుంది. మెట్పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరంగా పాటుపడిన పేద బడుగు, బలహీనవర్గాల నాయకుడు కొమిరెడ్డి రాములు పేద అట్టడుగు ఆనగారిన వర్గాల వారు బాగా చదివి అభివృద్ధి చెందాలని 50 సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతంలోని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజల్లో చైతన్యానికి కృషి చేసిన మహనీయుడు కొమిరెడ్డి రాములు అయితే నియోజకవర్గాల పునర్విభజనలో 2009లో కోరుట్ల నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. 2009 శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో ఆయన పోటీ చేయలేకపోయారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కించుకొని పోటీ చేసినా విజయంసాధించలేకపోయారు 2018 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారు. కొమిరెడ్డి రాములుకు భార్య జ్యోతిదేవి, ముగ్గురు కుమారులైన కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కొమిరెడ్డి కపిల్ ఉన్నారు.
సంతాపం:
మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మృతి పట్ల కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్రావు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు, విశ్రాంత ఇంజనీర్ల రాష్ట్ర నాయకులు కరెంటు గంగారెడ్డి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు సౌడాల కమలాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో రాజకీయ డ్రామా

## బిజెపి, బిఆర్ఎస్‌లపై మల్లు విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజామంటలు):** రాష్ట్రంలో రాజకీయ డ్రామా రసకందాయ కంగా నడుస్తోందని కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. బుధ వారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లా డుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌లో రెండు వారాల తర్వాత ఛైర్మన్‌ను విచారణ చేశారని, సిట్ విచారణ వద్దని.. సీబీఐ విచారణ కావాలని అఖిలపక్షం మొత్తం కోరిందన్నారు. మరోవైపు టెన్త్ పేపర్ వరుసగా రెండు రోజులు లీకైయిందని.. ఎగ్జామినేషన్ సిస్టంను పనిచేయించే వ్యవస్థ ప్రభుత్వం దగ్గర లేదని మల్లు రవి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినవారి నోళ్లను అరెస్టుల ద్వారా మూయిస్తోందని, తెలంగాణ ప్రభుత్వ పాలన గాడి తప్పిందని అన్నారు. ప్రశాంత్. బండి సంజయ్‌తో వందల సార్లు ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందని మల్లు రవి ప్రశ్నించారు. బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం ద్వారా బీఆర్ఎస్ లీక్‌ల మీద పోరాడుతున్నట్లుగా బీజేపీ ఎక్స్‌పోజ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నా యన్నారు. ప్రస్తుతం ఉన్న టీఎస్‌పీఎస్సీ సభ్యులు, ఛైర్మన్‌ను మార్చి కొత్త వారిని నియమించాలని మల్లు రవి డిమాండ్ చేశారు.





# ఘనంగా శ్రీ సంకట విమోచన హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలు


**హైదరాబాద్ ఏప్రిల్ 5(ప్రజా మంటలు):** శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానం వారి శ్రీ సంకట విమోచన హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ధ్వజారోహణము, గణపతి పూజ, పుణ్యాహవాచనము, అంకురార్పణ, దీక్ష స్వీకారము, ఆవాహన మంటప ఆరాధన నిర్వహించారు.

పంచాన్హిక బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీ వరకు కొనసాగునని ఆలయ కన్వీనర్ బి. భరత్ రెడ్డి తెలిపారు. వైదిక క్రతులను పార్నంది. రాజేశ్వర్ శర్మ ,బిజుమళ్ళ .బిందు మాధవ శర్మ నేతృత్వంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అడ్వైజరి కమిటీ సభ్యులు ,భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# పుట్టిన రోజు శుభాకాంక్షలు బియ్యాల విజయ్ కుమార్

**- రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్**



66 వసంతాలు పూర్తి చేసుకొని 67వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా మీ జన్మదినం మాకు పండగ రోజుగా ఆనందాలు వెల్లి విరిసేలా మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో, మహదానందంగా ఉండాలని కోరుకుంటూ మీకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.
భార్య : శకుంతల బియ్యాల.
కొడుకు - కోడలు : బియ్యాల. శ్రీనివాస్, అనూష
కూతురు - అల్లుడు : సిరిసిల్ల శ్వేత, విక్రాంత్ శర్మ
మరియు కుటుంబ సభ్యులు.







# ఘనంగా ముగిసిన శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం

**ధర్మపురి ఏప్రిల్ 5 (ప్రజా మంటలు):** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శేషప్పకళా వేదికపై గత ఏడు రోజులుగా సంగనభట్ల నరేందర్ శర్మ బృందముచే హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహ కార్యక్రమం కొనసాగుతుండగా బుధవారం ముగింపు కార్యక్రమం జరిగింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర నుండి 7 గంటల వరకు పారాయణ కార్యక్రమం కొనసాగ గా ముగింపు కార్యక్రమ అనంతరం దేవాలయం పక్షాన ఆలయ చైర్మన్ ఇందారపు రామన్న ,ఆలయ అర్చకులు నేరెళ్ల శ్రీనివాస ఆచార్యులు స్వామివారి శేష వస్త్రాలతో నరేందర్ శర్మ దంపతులను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో అలువాల. శ్రీనివాస్, గుని శెట్టి. రవీందర్, దేవళ్ళ .కిరణ్ పాల్గొన్నారు. వేద బ్రాహ్మణోత్తములు నరేందర్ శర్మ దంపతులకు ఆశీర్వచనం చేశారు. విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.




# ఇది కాకి గోల కాదు, బతుకు తండ్లాట

## తెలంగాణ ప్రజల అభివ్యకీకరణ

## బలగం సినిమా ప్రజల సంస్కృతికి ప్రతీక

### గుర్రం సీతారాములు

సాంస్కృతిక ఫాసిజంతో పోలిస్తే పిట్టకు ఇంత పెట్టి దండం పెట్టడం అవివేకమూ అజ్ఞానమూ కాదు. అది ఒక పరంపర. శోకం. తెలంగాణ ఉత్సవం. బ్రతుకు చుట్టూ ముడిపడ్డ ఏ భావోద్వేగాల చరిత్ర అయినా మనోఫలకం మీద స్థిరస్థాయిగా నిలబడిపోద్ది అనడానికి ఇటీవల వచ్చిన బలగం సినిమా సాక్ష్యం . తెలంగాణ ఒక మారుమూల పల్లె ఇంటింటి బ్రతుకు తండ్లాట బలగం. క్రాఫ్ట్ రీత్యా గొప్ప సినిమా కానప్పటికే చూసిన ప్రతి వీక్షకున్నీ కన్నీటినీ వరదల్లో ముంచెత్తింది. ఈ మాట అతిశయోక్తి అనిపించినా అది నిజం. ఆ ఆఖరికి ఈ సమీక్షకున్ని కూడా. కథ చిన్నది. కథనం జీవితం అంత విశాలమైనది. దర్శకుడు అంత పేరున్నవాడు కాదు, నటులు పెద్దగా అందరికీ తెల్సినవాళ్ళు కాదు. మన పక్కింటి సాధారణ బ్రతుకులే అవి. ఏ పొలం గట్టు దగ్గరో. పచారికొట్టు దగ్గరో, కాకా హొటల్లోనో, గ్రామాయణాన్ని సంసారం అంతా బైటేసుకునే ఆలు మొగల పంచాయితీ కదంబ హారం బలగం సినిమా. వెండితెర వెలుగుకు అదనపు సొబగు బ్రతుకంత సంక్లిష్టమైన విస్తారమైన భవ బంధనాల అల్లిక సినిమాగా రూపుదిద్దుకున్నది. మరీ ఇచ్చింతరం కాకుంటే జీవితాన్ని చూడడానికి కృతకమైన సినిమాకి పోవాలా అని మీరు అడగొచ్చు. నిజానికి ఇది నీ కథ, నా కథ, మనందరి కథ. ప్రేమ, అసూయ, దుఃఖాల కలబోత ఇది. చావు చుట్టూ అల్లుకున్న గ్రామ్యం బలగం.




చావు పుట్టుకల సంసార సాగర ఘోష ఎక్కడ మొదలు పెట్టాలి. ఊరుంటే వాడ,వాడ పక్క స్మశానవాటిక,కాటి సీను బుద్దుడి దగ్గరికి ఒకడు వచ్చి 'నా జీవితం పరమ పంకిలంగా ఉంది నాకు కాస్త శాంతిని ప్రసాదించు సావీ' అని వేడుకున్నాడట.ఆయన ఒక మాట చెప్పాడు వీలుంటే చావు చూడని ఇంటి నుండి పిడికెడు ఆవాలు తీసుకుని రా అనే ఆజ్ఞ వేసాడట. ఎక్కడా ఒక్క ఆవగింజ కూడా అతనికి దొరకలేదు. కనుక బలగం సినిమా మన జీవితంలో లేదు అంటే మీ ఇంట్లో ఆవాలు దొరుకుతాయి అన్నమాట. తెలంగాణకే పరిమితం అయిన విచిత్ర పద్దతులు ఉంటాయి. దాపరికం తెలియని ఆతిథ్యాలు ఉంటాయి. అరమరికలు జాడతెలీని అన్యోన్యత ఉంటుంది. కోపం అయినా ప్రేమయినా దాచుకోలేని అమాయకత్వం.ఇంటికి పిలిచిన అల్లున్ని నిర్లక్ష్యం చేసిన కొమరయ్య కొడుకులు నల్లిబొక్క దగ్గర పెరిగిన పంచాయితీ ఇరవై ఏళ్ళ తర్వాత ఇంటి పెద్ద చనిపోతే ఉన్న వూర్లోనే ఉన్న కన్నవాళ్ళను చూడలేని బిడ్డ, సూరత్ బోయిన చిన్న కొడుకు, బ్రతుకు దినగండమై అప్పులపాలైన సగటు తెలంగాణ మనవడు, లగ్గం పైసలు వస్తే తప్ప కష్టాలు తీరని నిరుద్యోగి తన అప్పులు తీరడం దానికి కుటుంబాన్ని కలపడానికి చేసిన బ్రతుకు పోరాటమే బలగం సినిమా. పిండాన్ని కాకి ముట్టడం అనే సాంప్రదాయం చుట్టూ తిరిగిన ఈ శూద్ర కథ 'కాకి గోల' అయి నవ్వుల పాలైనది. అయినా ఊరువూరంతా ఒక దగ్గర రచ్చబండ దగ్గర సినిమా ఆడుతోంది. ఇటీవల కాలం లో ఏ సినిమా కీ ఇటువంటి గౌరవం దక్కలేదు.

యాభై అరవై ఏళ్ళకింద యు ఆర్ అనంతమూర్తి సంస్కార అనే నవల రాసాడు. తాను యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్న రోజుల్లోనే ఆ నవల రాసుకున్నాడు. నవల రాసాక ఇంకో పది పదిహేను ఏళ్ళకు పట్టాభి గా పిలవబడిన తిక్కవరపు పట్టాభి రామిరెడ్డి, తన భార్య అయిన స్నేహలత ను గిరీష్ కర్నాడ్ నూ పెట్టి సినిమా తీసాడు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమా ఒక ఒక అలజడి. ఇంత చిన్న అంశం కూడా సినిమా తీస్తారా అనే ప్రశ్నలు కథే ఏమిటి అంటే ఒక అగ్రహారం లో ప్రాణేశాచార్య అనే నిష్టాగరిష్ట బ్రాహ్మణుడు, అదే వూరిలో సంధ్య, నిష్ట అన్నీ వదిలేసి కులం గాని ఒక అమ్మాయి చంద్రితో సహజీవనం చేస్తున్న నారాయణప్ప. పశ్చిమ కనుముల్లో జరిగిన ఈ కథను శృంగేరి పీఠానికి దగ్గరలో ఉన్న వైకుంటపురం గ్రామంలో చిత్రీకరణ చేసారు. అగ్రహారాన్ని దిక్కరించిన నారాయనప్ప తన బ్రతుకేదో తాను బ్రతికి ఒక మిట్ట మధ్యాహ్నం కన్నుమూసాడు.

ఊరంతా అన్నం తినేవేళలో ఈ చావు వార్త విన్న అగ్రహారం మైలపడ్డది. తిండీ తిప్పలు మాని బ్రాహ్మణ ఆచారాలు విస్మరించి 'అడ్డగోలు తిళ్ళూ తిరుగుళ్ళూ' తరిగే నారాయనప్ప - చంద్రిల మధ్య కుదిరిన అ(స)క్రమ సంబంధం చుట్టూ అల్లుకున్న నైతిక అంశాల చర్చ. రోగాల బారిన పడి చనిపోయిన నారాయణప్ప పుట్టుక తో బాపడు అయినప్పటికీ గుణ రిత్యా చండాలుడు కనుక పోయినవాడి అంతిమ సంస్కారాలు 'సంస్కార హితంగా జరగాలా 'చండాల' పద్దతిలో జరగాలా అనే మీమాంస వైకుంటపురం అగ్రహార పెద్దల కి వచ్చింది. ఆ సందేహ నివృత్తి చేయగలిగిన వాడు ఆ అగ్రహారం లో ఇటువంటి సందిగ్ధత ను విడమర్చి చెప్పే ఘనాపాటీ లు లేరు కనుక ఊరి పెద్దలంతా ఆ శవాన్ని అలాగే వదిలేసి ప్రాణేశాచార్య దగ్గరకు వచ్చింది పంచాయితీ. ఒక పక్క వూరిలో పొయ్యిలో పిల్లి లేవలేదు. మైల తీరితే తప్ప గంగ ముట్టని నీతివంతమైన అగ్రహారం శవ కంపు ఒక వైపు పైన కాకులు గద్దలు కింద చచ్చిన ఎలకలతో పిల్లలు స్త్రీలు ఆకలితో సతమతం అవుతున్నారు.??
పంచాయితీ ఘనాపాటీ ప్రాణేశాచార్య దగ్గర ఉంది. అప్పుడు చంద్రి తన వంటి మీద ఉన్న బంగారు నగలు తీసి పంచాయితీ జరుగుతున్న అరుగుమీద పెట్టింది. అంత ఖరీదైన బంగారం అక్కడ ఉన్న అందరినీ ఆకర్షించింది.అందరి కళ్ళూ చెంద్రి బంగారం మీదనే. మొత్తానికి తాను నేర్చుకున్న సమస్త శాస్త్రాలు ఏవీ తన ప్రశ్నకుజవాబు చెప్పలేకపోయాయి . చివరికి ఇల్లు వదిలి ఊరిబయట ఆంజనేయ స్వామీ గుడిలో కి తదేక ప్రార్థన లో మునిగిపోయాడు ఆ ఘనాపాటి. ఊరిబయట ఆంజనేయ స్వామీ గుడిలో సదరు పండితుడు గుడి బయట మైలతో ఉన్న అగ్రహారీకులు వీళ్ళ అందరికీ దూరంగా అంటరాని చంద్రి. అసలు చచ్చిన వాడు బాపడా కాదా వాడి అంతిమ సంస్కారం ఎలా జరపాలి అనే చిక్కు ప్రశ్నకు తన ముందున్న ఏ శాస్త్రమూ వేద ఉపనిషత్ గ్రంథాలూ సమాధానం చెప్పలేదు. లోపల గుడిలో గందరగోళం, గుడి బయట ఆకలి కేకలు ఒక వైపు హితుడు పోయాడనే దుఖంలో చంద్రి. సమస్యకు పరిష్కారం కనుగోనలేని నిస్సహాయత ఒక వైపు మరో వైపు రోగిష్టి పెళ్ళాంతో ఏళ్ళకు ఏళ్ళుగా అన్ని సుఖాలకూ దూరం అయిన ఆ ప్రాణేశాచార్య ఆ రాత్రి ఆ అంటరాని చంద్రితో ఏకమౌతాడు. ఇప్పుడు ధర్మం చెప్పాల్సిన పూజారి ఏ నైతికతతో నారాయణప్పను దోషిని చేయగలడు . మొత్తానికి చంద్రి ఎలాగో కష్టపడి తన ఇష్ట సఖుడికి అంతిమ సంస్కారం చేయడం తో సంస్కార సినిమా ముగుస్తుంది. కర్నాటకలో మధ్వాచార్య సాంప్రదాయులు అగ్రహారీకుల కథ.

ఏముంది ఇందులో చచ్చిన శవ అంతిమ సంస్కారాలు ఎలా జరిగితే ఏమిటి అనే ప్రశ్న ఇంతవరకూ ఎవరూ వేయలేదు. ఎందుకంటె ఇది ధర్మంచుట్టూ అల్లబడిన భావోద్వేగాల కథనం. ఇది బ్రాహ్మణ కుల ఆచారాలను సదాచారాన్ని ప్రశ్నించిన సినిమా. ఒక సదాచారి ధర్మం తప్పినా తన పుట్టుక మూలంగా లబించిన సోషల్ కాపిటల్ ఒక అగ్రహారం ఎలా స్వీకరించిందో చెప్పిన సినిమా. ఈ దేశ లో అన్ని పుట్టుకలూ పుట్టుకలు కావు, అన్ని బ్రతుకులూ బ్రతుకులు కావు, అన్ని చావులూ చావులు కావు. నారాయణప్ప చావు ధార్మిక శాస్త్రాల ఉనికి అస్తిత్వానికి ఒక పరీక్ష పెట్టింది. బలగం సినిమా తెలంగాణ కొమరయ్య చావు కొందరిని మారు మనుసు పొందేలా చేసింది మరి కొందరిని ఆ చావుని ఎద్దేవా చేసేలా చేసింది. విచ్చిన్నమైన కుటుంబాన్ని కలిపేలా చేసింది.



యాభై ఏళ్ల కింద తీసిన సంస్కార సినిమా అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమా తలెత్తుకు తిరిగే రీతిలో పురష్కారాలు అందుకున్న సినిమా. చరిత్ర మన కళ్ళ ముందే ముగిసిపోయింది. ఇరవై ఏళ్ల కింద కె.టి.యెన్ శాస్త్రి 'తిలదానం' సినిమా తీసాడు. నమ్మిన విలువలు ఆచరించి తోటి బాపన పండితుల తో పోటీ పడలేని ఒక సత్తెకాలపు ముసలి తండ్రి తన కొడుకు నక్సల్బరీ ఉద్యమంలో కలిసిపోతే కోడలు మూలా నక్షత్రం లో పుట్టిన మనవడితో బ్రతుకు దెరువు కోసం చచ్చిన శవాల దగ్గర తిలదానం తీసుకోవడం అనే బాధ్యతను తన అంతిమ ఘడియల్లో మోసిన బ్రతక నేర్వని ఒక పూజారి కథకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. ఇవి చావు చుట్టూ అల్లబడి వెండితెరను ముద్దాడిన కథనాలు. ఎటుకూడి కొమరయ్య బ్రతుకే కాకి గోల అయ్యింది.
ఇక్కడ ఒక ప్రశ్న అడగాలి అనిపిస్తోంది. సంస్కార సినిమాలో నారాయణప్ప బ్రాహ్మణుడు కాకుండా ఏ దళితుని కథో అయితే ఆ సినిమా ఇంత ప్రజాదరణ పొందేదా ? తిలదానం కథలో ఒక బుడగ జంగపు వాడో, ఏ శారద కాండ్లు అయితే ఆ సినిమా ని శాస్త్రి తీసేవాడా ? మరి జబర్దస్త్ కమెడియన్ అనే ఒక సూద్ర పోరడు సినిమాలో జనాలు ఎందుకు హేతువుని వెతుకు తున్నారు. బెన్ హర్, ట్రాయ్, లాంటి సినిమాలను మిక్షిలో రంగరించి 'మహిష్మతి' లాంటి ఊహా పరికల్పలన, క్షత్రియ-బానిస విలువలను , కట్టప్ప లాంటి నమ్మకమైన బానిసలను తయారు చేసుకోవడం తెలుగు సినిమా పుట్టినప్పటి నుండీ చూస్తూనే ఉన్నాము. అక్రమంగా సంపాదించిన అదనపు విలువల, హవాలా సొమ్ము, రాజకీయ జోక్యం మూలంగా ఇవ్వాల 'బాహుబలి' లాంటి సినిమాలు తయారు అవుతున్నాయి.
దాని లక్ష్యం అదే దోపిడీ విలువలను తయారు చేయడం అమ్మడం. శవాలతో సంపర్కం చేసే అఘోరాలను ఆదరించిన తెలుగు కళామతల్లి, సైకోపాత్ పశుపతినీ, ఏ ఆదిలాబాద్ అడివిలో పోడు భూములను కొట్టుకునే కొమురం భీము, విశాఖ మన్యంలో కొట్లాడిన సీతారామరాజు ఏనాడూ కలవని వాళ్ళు నాటు నాటు అని లిల్లాయి పాట పాడితే దానికి ఆస్కార్ కొనుక్కుని మురిసి ముద్దైన మన చైతన్యం చూస్తే ఈ ప్రశ్న అడగాలి అనిపించింది.

(ముగింపు రేపటి సంచికలో)

# బాలలకు నీతి కథలు అవసరం

**సిద్దిపేట ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** నేటి బాలలకు చక్కటి నీతితో కూడిన కథలు ఎంతైనా అవసరమని, పంచతంత్రం లాంటి కథలు చదవడం వల్ల విద్యార్థులలో నీతి పెరుగుతుందని ప్రస్తుత కాలం లో అలాంటి కథలు తెలియజెప్పాలని,అప్పుడే విద్యార్థుల్లో సత్ప్రవర్తన అలవడుతుంది. దాదాపు గా అలాంటి కథలే యాడవరం చంద్ర కాంత్ గౌడ్ రాసినవే "చంద్రుడు చెప్పిన కథలు "అని తెలంగాణ విశ్వ



విద్యాలయం ప్రొఫెసర్ గుమ్మన్న గారి బాల శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పుస్తక పరిచయ సభలో ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి పాఠశాలలో విద్యార్థి చేతిలో ఉండవలసిన కథల పుస్తకం చంద్రుడు చెప్పిన కథలు. దాదాపు ముప్పయి అయిదు కథలు విద్యార్థులలో మార్పు రావడానికి ఉపయోగపడే విధంగా చంద్రకాంత్ గౌడ్ రాశారని , ఇది తన కు తొలి కథల సంపుటి కావడం గమనార్హం. భవిష్యత్తులో మరిన్ని కథల పుస్తకాలు రచయిత కల%శీ% నుండి జాలు వారాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సుగుణ సాహితీ సమితి జిల్లా కన్వీనర్ బైతి దుర్గయ్య, డాక్టర్ వాసర వేణి పరుషరాములు, చెన్న కృష్ణారెడ్డి, పుస్తక సమీక్షకులు వేల్పుల రాజు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పేపర్ లీకేజీలో బిజెపి నేతల హస్తం

**కోరట్ల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** పట్టణములో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో కోరట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రములో జరుగుతున్నా అబి వృద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర బీజేపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తూ రాష్ట్రం లో అస్తిరతను సృష్టి న్చేదుకు దుర్మార్గపు అలోచన చేస్తున్నారని దుయ్యాబట్టారు. బీజేపీ ప్రభుత్వం యువత, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని



వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని అన్నారు.బండి సంజయ్ తమ అనుచరులతో పేపర్ లీకేజీ లాంటి నీచమైన పనులు చేయించడం సమంజసం కాదని.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి, ఆరాచకాలను ప్రశ్నిస్తే వారిపై ఈడి,సిబిఐ లతో కేసులు పెట్టిస్తున్నారని ఇకనైనా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర బీజేపీ నాయకులు తమ విధానాలు మార్చుకోవాలని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కోలేటి దామోదర్ పాల్గొన్నారు.

## ఘనంగా అఖండ రామ నామ సంకీర్తనం

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** స్థానిక అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని స్వామి ఎదుట 108 కలశాలు, స్థాపించి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుంది.





ఈరోజు అఖండ రామనామ సప్తాహం ఉదయం, ప్రారంభమైంది. ఉదయం 8:00 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా మాతలు, పురుషులు, శ్రీరామ జయరామ జయ జయ రామ, అనే నినాదంతో వివిధ బాణీలు కుర్చీ భజన చేయడం జరుగుతుంది. భక్తులకు టీ, అల్పాహారం, భోజన వసతులను ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 9:30 నిమిషాల వరకు ఈ అఖండ రామనామ భజన కొనసాగుతుందని ఈనాటి కార్యక్రమంలో మాతలు, ప్రముఖులు, మరియు ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్, గుడికందుల శ్రీనివాసు, కొత్త మోహన్, కె.ఎల్.వి. కృష్ణ, వీరబత్తిని శ్రీనివాస్, అనంతుల ప్రేమ్, కొత్తపెల్లి శ్రీనివాసు, కొత్తపెల్లి నాగభూషణం, బోనగిరి శ్రీనివాస్, బట్టు అరుణ్, మానుక సంతోష్, నూనె రాధాకృష్ణ , జైశెట్టి రాజశేఖర్, ముసిపట్ల లక్ష్మీనారాయణ,తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రావు జయంతి నిర్వహించిన బిజెపి దళిత మోర్చా

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని బుధవారం స్థానిక శివ గాయత్రి అనాధల ఆశ్రమంలో పండ్లు ఫ్రూట్ జ్యూస్ లు పంపిణీ చేసిన బిజెపి దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు నక్క జీవన్. ఈ సందర్భంగా నక్క జీవన్ మాట్లాడుతూ మొట్ట మొదటి ఉప ప్రధాని పదవి జగ్జివన్ రామ్




నిర్వహించారని, పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా ఉపాధ్యక్షులు కళ్యాణ్ బాబు, కంటే జశ్వంత్, కార్యదర్శి లింగంపల్లి పవన్, నక్క పవన్, బూత్ అధ్యక్షులు నక్క నితీన్, వంశీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో పదో తరగతి వార్షిక పరీక్ష పేపర్ లీకేజీలోను బిజెపి కుట్ర

**బండి సంజయ్ వెంటనే తన పదవులకు రాజీనామా చేయాలి**

**హుస్నాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** రాష్ట్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ హస్తం ఉందని బిఆర్ఎస్వి హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గందే చిరంజీవి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అలాగే బిజెపికి బండి సంజయ్ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తదనంతరం బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం పల్లి పరశురామ్ మాట్లాడుతూ.... పదో తరగతి పేపర్ లీకేజీలో బిజెపి హస్తం ఉందని బట్టబయలైందని అన్నారు. బిజెపి నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం పోలీసులు బట్టబయలు చేశారని, ఇందులో బిజెపి నాయకులు సూత్రధారులు అన్న విషయం కూడా వెల్లడైందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని అలాగే ప్రభుత్వంపై బురద చల్లాలనే ఉద్దేశంతోనే బిజెపి నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు విద్యార్థులు, యువత జరుగుతున్న పరిణామాలను గమనించాలని వారు కోరారు. బిజెపి రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా తెగిస్తుందనే విషయాన్ని 10వ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ రుజువు చేసిందని వారు అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వెంటనే విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని, నైతిక విలువలు ఏమాత్రం ఉన్న వెంటనే తన పదవులకు రాజీనామా చేయాలని తన నిజాయితీని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర



ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పదవ తరగతి పరీక్షలు, పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం, ప్రభుత్వాన్ని బదనాం చేయాలని తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని దురుద్దేశంతో బిజెపి నాయకులు పనిచేయడం సిగ్గుచేటని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కామిరెడ్డి క్రాంతి, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్,అరుణ్ కుమార్, విజయభాస్కర్, కౌన్సిలర్ బోజ్జ హరీష్, మేకల వికాస్ విద్యార్థి,యూత్, సోషల్ మీడియా విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన పాత్రికేయుడు 'బోనగిరి మనోజ్'

**సైదాపూర్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లాలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ అన్నారు. సైదాపూర్ మండలం గొడిశాల గ్రామంలో మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందిన బోనగిరి మనోజ్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మనోజ్ భౌతిక కాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. సుదీర్ఘకాలం సైదాపూర్ మండలంలో పాత్రికేయునిగా పనిచేసిన మనోజ్ ఆకస్మిక మృతి కలచి వేసిందన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం 100 కోట్లు కేటాయించామని ప్రకటిస్తున్నా, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు అవి ఉపయోగపడడం లేదన్నారు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సాయం, 3000 పెన్షన్ అనేది అందని ద్రాక్షగా మిగిలిపోయింది అన్నారు. మీడియా అకాడమీ నుండి మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఏళ్ల తరబడి ఆర్థిక సహాయం అందకపోవడంతో, జగిత్యాల జిల్లాలో యూనియన్ మరణించిన జర్నలిస్టు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు మండలాల వారీగా భిక్షాటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మనోజ్ అంత్యక్రియల నిమిత్తం జిల్లా యూనియన్ పక్షాన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు. ప్రభుత్వం మరణించిన జర్నలిస్టుల విషయంలో మానవత దృక్పథం చూపాలని, అక్రిడికేషన్ తో సంబంధం లేకుండా, పాత్రికేయ వృత్తిలో



అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు సారాబుడ్ల రాజిరెడ్డి, రామకృష్ణ, స్థానిక పాత్రికేయుడు తిరుపతి తదితరులు, మనోజ్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ప్రధాని మోదీ, సంజయ్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**గొల్లపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** పేపర్ లీకేజీల బాగోదానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అంటూ ఆరోపిస్తూ గొల్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రధాని మోదీ, సంజయ్ దిష్టిబొమ్మలను దహనం చేసి బుధవారం నిరసన తెలిపారు. బీఆర్ఎస్ మండల పట్టణ శాఖల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు జగిత్యాల నిర్మాణం ప్రధాన రహదారిపై స్థానిక ఎంపీపీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై గంట పాటు రాస్తారోకో నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా ప్రశ్న పత్రాల లీక్ వ్యవహారంను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ని సమాజం నుంచి విలువేయాలని డిమాండ్ చేశారు. సీఎం సర్కార్ను భద్రం చేసే కుట్రలో భాగంగా బండి సంజయ్ అనుచరులతో ఎస్ఎస్సి ప్రశ్న పత్రాలను చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీకి బిజెపి సర్కార్ కు బండి సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు చెలగాటమాడుతున్న బండి సంజయ్ ను రాష్ట్రం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోదీ బండి సంజయ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ



కార్యక్రమంలో సింగిల్ విండోల జిల్లా చైర్మన్ డాక్టర్ సుంకిశాని రాజసుమన్ రావు, ఎంపిపి శంకరయ్య జెడ్పిటిసి జలంధర్, ఎఎంసి చైర్మన్ హన్మండ్లు , మాజీ చైర్మన్ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు, పట్టణ శాఖ అధ్యక్షుడు జలంధర్, యూత్ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయకులు పాల్గొన్నారు.

## కలం మూగబోయింది

అబలలను కభలిస్తున్న
ర్యాగింగ్ భూతాన్ని చూసి
బలాత్కారాలకు
బదులియ్యలేక
నా కలం మూగబోయింది..
లీకుల పేరుతో కకావికలమై
మట్టిపాలౌతున్న యువత
చీకటి భవిష్యత్తు చూసి
నా కలం మూగబోయింది..
దోపిడీ దొంగల చేతుల్లో
పడి
ఎండిన పేగుల ఆకలి
కేకలు విని
చేయూతనివ్వలేని
నిస్సత్తువతో
నా కలం మూగబోయింది..
ప్రజాస్వామ్య గొంతుకకు
అధికార మదం కళ్లెం
వేస్తుంటే
చేయెత్తలేక, నిలదీయలేక
నా కలం మూగబోయింది..
ఖద్దరు, ఖాకీ దెబ్బలకు
నలిగిన పేదల బతుకులు
చూసి
ఛిన్నమైన మనసుతో
నా కలం మూగబోయింది..
శాలువా దుప్పట్లకు, జనాల
చప్పట్లకు
అంగట్లో సరుకై సలాం
కొడుతున్న



అక్షర యోధుల కలాల
చూసి
నా కలం మూగబోయింది..

డా. ఎక్కలదేవి మోహనకృష్ణ
భార్గవ
సామాజిక కవి, రచయిత..
జనగామ జిల్లా
సెల్ : 7416252587

## బ్యాక్ లాగ్ పరీక్షలకు అనుమతి

**హనుమకొండ ఏప్రిల్ 05 (ప్రజామంటలు) :** కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పూర్వపు విద్యార్థులు (ఇయర్ వైజ్ స్కీం) తమ బ్యాక్ లాగ్ పేపర్ లను తమ కోర్స్ కాలం పూర్తి అయినప్పటికీ బ్యాక్ లాగ్ పేపర్ ల పరీక్షలు రాసుకోవటానికి అనుమతి ని ఇస్తునట్టు, దీనికి సంబందించిన ఉత్తర్వులు ను పరీక్షల నియంత్రణ అధికారి తెలిపారు, డిగ్రీ (నాన్ ప్రొఫెషనల్) ఇయర్ వైజ్ స్కీం లో ప్రాసెసింగ్ ఫీజు రూపాయలు 3000/- చెల్లించి అకాడమిక్ బ్రాంచ్ లో దీనికి సంబందించిన అను మతి తీసుకొని బ్యాక్ లాగ్ పేపర్ ఒక్కింటికి రూపాయలు 4000/- చొప్పున దరఖాస్తు తో సమర్పించి, ఏప్రిల్ 25 వ తేదీలోగా అప్ లోడ్ చేయాలనీ రూపాయలు 50/- అపరాధ రుసుము తో ఏప్రిల్ 29 వ తేది లోపు మాత్రమే పరీక్షల నియంత్రణ అధికారికి అప్లోడ్ చేయాలనీ, గడువు తరువాత దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www. kakatiya.ac.in లేదా www.kuonline.co.in లో చూడాలని పేర్కొన్నారు.

# కోర్టు భవనానికి లిఫ్ట్ ఏర్పాటుకు సహకరిస్తానన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం. జగిత్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కోర్టు భవనానికి లిఫ్ట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాద వృత్తి రాజకీయ జీవితానికి బాటలు వేసింది. తనవంతుగా కోర్ట్ భవనానికి లిఫ్ట్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి ఆధ్వర్యంలో నిరసన, ధర్నా

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అరెస్ట్ కి నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రాలు స్థానిక తహసిల్ చౌరస్తాలో బుధవారం జిల్లా బిజెపి ఆధ్వర్యంలో నిరసన ధర్నా



చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ చేసిన బండి సంజయ్ కి బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని, మొన్నటికి మొన్న టి.ఎస్.పి.ఎస్.సి. లికేజి ఘటన మరువకముందే నిన్న 10 వ తరగతి పేపర్ లీక్ అవ్వడం ప్రభుత్వ అసమర్ధతకు బాధ్యత రాహిత్యనికి నిదర్శనం అని తెలంగాణ ప్రభుత్వం అంటేనే లికేజి అనే అన్న విధంగా తయారైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలకమర్రి మదన్ మోహన్, వీరబత్తిని అనిల్, రాగిల్ల సత్యనారాయణ, భూమి రమణ, కొక్కు గంగాధర్, నలువల తిరుపతి, రెంటం జగదీష్, ఆమోద రాజు, పవన్ సింగ్, చింత అనిల్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అరెస్ట్ కు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**రాయికల్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా బిజెపి రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్ మాట్లాడుతూ బండి సంజయ్ని అక్రమ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అన్నారు. ఈరోజు భారతీయ జనతా పార్టీని చూసి రాష్ట్ర ప్రభుత్వంలో వణుకు పుడుతుంది. టీఎస్పీఎస్సీ విషయంలో గాని టెన్త్ పేపర్ లీక్ విషయంలో గాని భారతీయ



జనతా పార్టీ పోరాడుతుంది. కాబట్టి ప్రభుత్వం ఇలా అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. ఈరోజు ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా మేము భావిస్తున్నాం. కాబట్టి బేసరత్తుగా బండి సంజయ్ ని విడుదల చేయాలని కోరుతున్నాం. లేనియెడల ఆందోళనను ఇంకా ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు బండారి సాయిరాజ్ గౌడ్, గజంగి విష్ణు, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి పరశు రాం, యువ మోర్చ నాయకులు సుమన్, తాళ్ల సాయికుమార్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు లక్ష్మణ్, వేణు, భారత నరసయ్య, శేఖర్, రమేష్, భూమేష్, రాజారెడ్డి, సత్యనారాయణ, సురకంటి రాజేందర్, గజ్జి వేణు,పల్లికొండ మనోహర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు

**రాయికల్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బీజేపీ నాయకులని అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులని నొక్కే ఈ ప్రభుత్వం పతనం ప్రారంభం అయింది వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం లోకి రావడం తత్యం కెసిఆర్ అవినీతి పాలనలో జరిగిన అక్రమాలను బయటికి తీసి అక్రమార్కులకు జైలు జీవితం గడపాల్సి వస్తుంది. ఇప్పటికైన ఇలాంటి అక్రమ అరెస్ట్ లు మానుకొని లీకేజీల పై దృష్టి పెట్టాలి. విద్యార్థులను నిరుద్యోగుల జీవితాలు



కాపాడాలని లీకులని పక్కదోవ పట్టించడానికి ప్రశ్నించే బీజేపీ నేతలనీ అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అని బీజేపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ముందస్తు అరెస్ట్ చేసిన వారిలో పట్టణ బీజేపీ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి కిషాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగలరపు లక్ష్మీనారాయణ.జిల్లా కిషాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి, ఏనుగు ముత్యం రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజనాల మధు, మైథాపుర్ గ్రామ శాఖ అధ్యక్షులు దుంపల రాజ రెడ్డి, పట్టణ ప్రదనా కార్యదర్శి పల్లికొండ నరేష్ ఉన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**రాం గోపాల్ పేట్ డివిజన్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నటువంటి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి



సంజయ్ కుమార్ ను కుట్రపూరితంగా అర్ధరాత్రి అరెస్టు చర్యలను నిరసిస్తూ రాం గోపాల్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల ప్రతాప్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ తీవ్రనిరసనలు వ్యక్తం చేసిన బిజెపి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, జిల్లా నాయకులు ఎస్సార్ మల్లేష్, ఎస్ మనోహర్, సీనియర్ నాయకులు చీర శ్రీకాంత్ మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసనలు చేశారు.

## నిరసన తెలుపుతున్న బిజేపి నాయకుల అరెస్ట్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ని అర్ధరాత్రి అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో నిరసన తెలుపుతున్న క్రమంలో మండల పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన పోలీసులు, అరెస్ట్ అయినా వారిలో మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, నాయకులు జనగాని కిష్టయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు పల్లేపాటి మధుకర్, యువమోర్చ మండల అధ్యక్షులు మంతుర్థి శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బిట్ల లింగయ్య, కిసాన్ మోర్చ జిల్లా నాయకులు ఎర్రోళ్ల రాజు, అల్లి కుమార్, మట్టపల్లి మధు, గనబోయిన నాగరాజు, తదితరులు ఉన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** స్వాతంత్ర సమరయోధుడుగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దీక్షతో అఖండ భారతవనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి వేడుకలను బుధవారం బేగంపేట బ్రాహ్మణవాడిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్ లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.



## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 115 జయంతిని పురస్కరించుకుని బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ



బోయిగూడ ఐడీహెచ్ కాలనీలో వున్న ఆయన విగ్రహమునకు మాజీ మంత్రి, ఎన్.డీ.ఎమ్.ఏ. మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమములో సికింద్రాబాద్ పార్లమెంటు కన్వీనర్ టి. రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఉమేష్ ఖండేల్వాల్, జిల్లా అధికార ప్రతినిధి వై సురేష్ కుమార్, అంగముత్తు శ్రీనివాస్, ఏసూరి సదానంద్, కుర్మ శంకర్, గుంటి సత్యనారాయణ, రఘునాథ్ గౌడ్ ,చంద్ర పాల్ రెడ్డి, కిరిటా, బి. వికాస్, కె. నరేష్, వెంకట్ రాజు, పిట్ల శ్రీనివాస్, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్ పాల్గొన్నారు.

## "బలగం" చిత్రం నటి 'విజయలక్ష్మీ' ని సన్మానించిన మంత్రి


**సికింద్రాబాద్, ఏప్రిల్ 05 ( ప్రజామంటలు):** లక్షలాది మంది ప్రేక్షకుల మన్ననలు పొందిన "బలగం" చిత్రం నటి 'విజయలక్ష్మి' ని సినిమాటోగ్రఫీ శాఖ



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సన్మానించారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసంలో పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆమె మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె నటనను మంత్రి ప్రశంసించారు. ప్రస్తుతం ఏ ఒక్కరి నోట విన్నా బలగం చిత్రం గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఆమె వెంట వెంకటాపురం కాలనీ అధ్యక్షుడు వజీర్ మోహన్ తదితరులు ఉన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బేగంపేట్ డివిజన్ ప్రకాశ్ నగర్ బస్ స్టాండ్ వద్ద గత కొన్ని సంవత్సరములుగా షేక్ గౌస్ ఆధ్వర్యంలో ఎండకాలంలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు ఏర్పాటు చేస్తున్న చలి వేంద్ర కేంద్రాన్ని ఈ ఏడాది కూడ ఏర్పాటు చేశారు. చలివేంద్రంను బుధవారం మాజీమంత్రి,




ఎన్.డీ.ఎమ్.ఏ మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి, రామ్ గోపాల్ పేట్ డివిజన్ కార్పోరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో యువమోర్చ నాయకులు మర్రి పురురవ రెడ్డి, మాజీ కార్పోరేటర్ వసంత నర్సింగ్ యాదవ్, మైనారిటీ నాయకులు ఉస్మాన్, ముజఫర్ అలీ, టి. శ్రవణ్, జంగయ్య, రాజు, అశ్విని, నిర్మల, గుంటి సత్యనారాయణ, రఘునాథ్ గౌడ్, చంద్ర పాల్ రెడ్డి, కిరిటా, బి. వికాస్, కె. నరేష్, వెంకట్ రాజు, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్ పాల్గొన్నారు.

# జనగామలో డా. బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి

**జనగామ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలు జరిగాయి. జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జడ్పీ చైర్ పర్సన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవల్లి కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఏసీపి దేవేందర్ రెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులతో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహానీయుల ఆశయాల సాధనకు అందరు కృషి చేయాలని వారి మార్గంలో ప్రయాణించాలని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజినల్ అధికారి మధుమోహన్ తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనల గురించి మాట్లాడారు. అనంతరం డా. బాబు జగ్జీవన్ రామ్, 116, వ జయంతి ఉత్సవాల కెక్ కట్ చేసి కార్యక్రమానికి వచ్చిన వారికి భోజనాలు స్వయంగా వడ్డించి వారితో భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్సవాల కన్వీనర్ మల్లిగారి మధు అధ్యక్షత వహించగా సమన్వయకర్తగా సాంఘిక సంక్షేమ శాఖ ఈడి కొర్నిలేస్, ప్రధాన కార్యదర్శి తిప్పారపు విజయ్ కుమార్, ఉన్నారు,ఈ కార్యక్రమంలో దీప్తి రమేష్, బొట్ల శేఖర్, గజవెల్లి ప్రతాప్, డాక్టర్ రాజమౌళి, నిర్మాల, బోట్ల నర్సింగరావు, జి రాజు, మేడి శ్రీనివాస్, బొట్ల శ్రీనివాస్, వాంకుడోత్ అనిత, జి రామచందర్, ఏ స్వామి నాయక్, రాగల్ల ఉపేందర్, జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న, బీసీ కార్పొరేషన్ ఈడీ రవీందర్, డి ఈ ఓ రాము, మున్సిపల్ కమిషనర్ రజిత, తాసిల్దార్ రవీందర్, జేరిపోతుల పరుశరాములు ఏబేవేలు, ఏం రాజు, ఉద్యానవన శాఖ అధికారి కే ఆర్ లత, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కన్నారపు శివశంకర్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.





# బీఆర్ఎస్ ద్వారానే ప్రజా సంక్షేమం

- **డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, కులాలు మతాల పేరుతో ప్రజలను విచ్చిన్నం చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ బీ ఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనం బుధవారం రాఘవ గార్డెన్స్ లో జరిగింది. హైదరాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ ఇంచార్జ్ డాక్టర్ దాసోజు శ్రవణ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ఎస్ యువ నేతలు తీగుల్ల కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, నాయకులు కంది నారాయణ, లింగాని శ్రీనివాస్, కరాటే రాజు, సమన్వయ కర్తలు జలంధర్ రెడ్డి, రాజ సుందర్ లతో పాటు పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్న ఈ సమ్మేళనంలో తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రసంగిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును రెండు కండ్లుగా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్నారని వివరించారు. తెలంగాణా ఉద్యమానికి కంచుకోటగా నిలిచిన సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ కార్యకర్తల కృషితో తాము విజయాలను సాధించుకున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ పరిధిలో నిత్యం ప్రజలతో తాము సాన్నిహిత్యాన్ని కలిగి ఉన్నామని తెలిపారు. పార్టీ ఇంచార్జ్ డాక్టర్ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.... తెలంగాణా అభివృద్ధి ని అడ్డుకొనేందుకు. సంపదను కొల్లగొట్టేందుకు బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు వివిధ శక్తులు పొంచి ఉన్నాయని తెలిపారు. వాటిని బీ ఆర్ ఎస్ కార్యకర్తలు ఎదుర్కోవాలని అయన పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రానికి తమ పార్టీ ప్రభుత్వమే చారిత్రక అవసరమని, మూడో సారి గెలిపించుకోవాలని దసోజు




శ్రవణ్ కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా ఉందని అయన అన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.... మున్ముందు తరాలు సైతం తమ పార్టీనే ఆదరించేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ పతకాన్ని పద్మారావు గౌడ్, డాక్టర్ శ్రవణ్ లు ఆవిష్కరించారు. చిరకాలంగా పార్టికి సేవలు అందిస్తున్న పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నేతలను ఈ సందర్భంగా సత్కరించారు.

# డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన "పాలమాకుల టీం"

**చిగురుమామిడి ఏప్రిల్ 05 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ గాదే రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. మొదటి బహుమతి 10 వేల రూపాయల దక్కించుకున్న పాలమాకుల టీం, రెండవ బహుమతి 4,500 రూపాయలు ఇందుర్తి టీం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ప్రత్యేకంగా స్పోర్ట్స్ విద్యాసంస్థలను ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడం జరిగింది. క్రీడాకారులు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలి. లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ గ్రామంలో స్థాపించి మండల్ నియోజకవర్గంతో పాటు నేడు డివిజన్ స్థాయిగా సేవలు చేయడం అభినందనీయమన్నారు గత వారం రోజులుగా గ్రామంలో డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి నీ ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు నగదు తో పాటు మెమెంట్ షీల్డును అందజేశారు. అనంతరం లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో పాటు ఆర్గనైజర్స్ వచ్చిన అతిథులందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ ఖర్వేద మహేందర్ రెడ్డి, ఇందుర్తి ఎంపీటీసీ అందే స్వప్న, గగిరెడ్డి పల్లె నవాబుపేట సర్పంచులు సన్నీల వెంకటేష్, బోయిన్ ప్రవీణ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య, మండల ఇంచార్జ్ కర్ర రవీందర్, రైతు సమన్వయ సమితి మండల




అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రామోజీ కృష్ణమాచారి, బెజ్జంకి రాంబాబు, మాజీ ఎంపీపీ అందే సుజాత, మాజీ ఎంపీటీసీ ఆకుల మొగిలి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు చింతపూల అంజయ్య ఉప సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు అన్నాడి మల్లికార్జురెడ్డి, ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు శ్యామల, విష్ణు, డాక్టర్ శ్రీను, సిరాజ్, రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ డైరీ మేనేజర్ చింతపుల నాగయ్య, కొమ్మెర భూపతిరెడ్డి, పిటి భీమర లక్ష్మణ్, కామెంట్రీ రాజశేఖర్ రెడ్డి, ఆర్గనైజర్స్ కంది మల్లారెడ్డి, గాలిపెల్లి అరుణ్, కుట్ల వంశీ, బోయిని ప్రశాంత్, సుతారి శేఖర్ తదితరులున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- **నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు**

**గొల్లపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు నాయకులు దళిత సంఘాల నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నక్క శంకరయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధుడిగా రాజకీయ నాయకుడిగా సంఘసంస్కర్తగా ఉప ప్రధానిగా కేంద్రమంత్రిగా సుదీర్ఘకాలం పాటు ఆయన దేశానికి ముఖ్యంగా నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలను త్యాగాలను వక్తలు కొనియాడారు అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో సింగిల్ విండోల ఫోరం జిల్లా చైర్మన్ డా. రాజసుమన్ రావు, జడ్పిటిసి జలంధర్, ఎఎంసి చైర్మన్ హన్మండ్లు, మాజీ చైర్మన్ లింగారెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు రమేష్, బాబు, యూత్ అధ్యక్షుడు రవీందర్,



తెలంగాణ అంబేద్కర్ యువజన జిల్లా సంఘం అధ్యక్షుడు వినోద్ సింగిల్ విండో చైర్మన్ వెంకట మాధవరావు నాయకులు శ్రీనివాస్, విక్రమ్, తిరుపతి, రామచంద్ర రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గీతా కార్మికుడు వంగ మచ్చగిరి కుటుంబానికి బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి టీమ్ సభ్యులు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం ఐత సాయితేజ, జక్కు రాకేష్ అందజేశారు.

## బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం

**మెట్టుపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బీజేపీ చీఫ్ బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం అని జగిత్యాల జిల్లా లీగల్ కో కన్వీనర్ తునికి వేణు గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి పర్యటనకు భయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ బిజెపి నేతలపై అక్రమ కేసులు నమోదు చేయించి అరెస్టులు చేయిస్తున్నారన్నారు. పేపర్ లీకేజీలో ప్రభుత్వ పరువు పోయిందన్న భయంతోనే దొంగే దొంగా దొంగా అన్న చందంగా



బీఆరెస్ నేతలు ప్రవర్తిస్తున్నారన్నారు. బిజెపి నేతలపై ఎన్ని కుట్ర కేసులు నమోదు చేసినా చివరికి ప్రజాకోర్టులో బీఆరెస్ కుట్రలు భయటపడక తప్పదన్నారు. ఇప్పటికైనా బీఆరెస్ అవినీతి, అక్రమాలని ప్రశ్నించే వారిపై కక్ష్య కడితే చట్టపరంగా ఎదుర్కోవడానికి బిజెపి లీగల్ సెల్ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## కోరుట్లలో బీజేపీ నాయకుల ముందుస్తు అరెస్టు

**కోరుట్ల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** నిన్న అర్ధ రాత్రి పదవ తరగతి పత్రమ్ లీక్ వ్యవహారంలో బండి సంజయ్ ను అరెస్టు చేయగా బీజేపీ శ్రేణులు



ధర్నా, రాస్తారోకోలు చేస్తారన్న అనుమానంతో మండలంలోని బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నాయకులలో సూద వేణి మహేష్, శ్రీనివాస్, నరేష్,మురళి, వెంకటేష్, ప్రవీణ్ సింగ్ తదితరులున్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 05 (ప్రజామంటలు)** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ అన్న గారిని నిన్న రాత్రి అక్రమ అరెస్టుని నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో ధర్నా మరియు నిరసన




కార్యక్రమాలు చేయకుండా, బుధవారం ఉదయం 4.30లకు ఇబ్రహీంపట్నం బిజెపి మండల అధ్యక్షులు బట్టు జకరయ్య తో పాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, బి జె వై ఏం ఉపాధ్యక్షులు వెంకటేష్, యాదవ్, అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పుస్తెమ్ మహేందర్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులను అక్రమంగా అరెస్ట్ చేసినారు అని మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య తెలిపారు.

## ఎంపీ బండి సంజయ్ అక్రమ అరెస్ట్ కు నిరసన అరెస్ట్ చేసిన పోలీసులు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అక్రమంగా అరెస్ట్ చేయడానికి నిరసనగా ఈరోజు నిరసన వ్యక్తం చేస్తున్న భారతీయ జనతా



పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, రాష్ట నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి, కిసాన్ మూర్చ రాష్ట అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్, ఇంకా రాష్ట, జిల్లా నాయకులు, మరియు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, పార్టీ నాయకులు ఏర్రగొల్ల శ్రీనివాస్, జనగానీ కిష్టయ్య, చిదురాల వెంకటేష్, పల్లేపాటి మధుకర్, స్వాతి, మమత, దేవేందర్ రెడ్డి, మధు, నాగరాజు, తదితరులను అరెస్ట్ చేసి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన పోలీసులు.

## టి.యు. డబ్ల్యూ.హెచ్-143 (ఐ.జె.యు) ఎన్నికలు

### అధ్యక్షులుగా రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా కనికరపు లక్ష్మణ్

**రాయికల్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 (ఐ.జె.యు) జగిత్యాల జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శికారి రామకృష్ణ, దొమ్మటి అంజు గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా సహాయ కార్యదర్శి ముంజ ధర్మపురి గౌడ్ ఆధ్వర్యంలో రాయికల్ మండల టి.యు. డబ్ల్యూ .హెచ్-143 (ఐ.జె.యు) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నాగిరెడ్డి రఘుపతి, ఉపాధ్యక్షులుగా మామిడిపెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కనికరపు లక్ష్మణ్,సహాయ కార్యదర్శిగా ఓరుగంటి భీమరాజు, కోశాధికారిగా కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎర్దండి జితేందర్, మాచర్ల మారుతి, అందె రంజిత్, మామిడిపల్లి మహేష్, చెట్ పల్లి మారుతి, ముంజ సుజిత్, జవ్వాజి నర్సయ్య, గంగాధరి సురేష్, మానిక్యం గంగాధర్, కొడిమ్యాల రామకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## బధిరుల ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటిన దేవీప్రసాద్

**హైదరాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా తన పుట్టినరోజు సందర్భంగా మలక్ పెట్ లోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో మాజీ బివరేజేస్ కార్పొరేషన్ చైర్మన్,ఉద్యమ



నాయకులు దేవిప్రసాద్ రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దేవిప్రసాద్ మాట్లాడుతూ.... తన పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ఇండియా చాలెంజ్ లో పాల్గొని మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పుడున్న కాలుష్యాన్ని నివారించాలి అంటే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు.ఒక మొక్కను నాటుతే అది వృక్షం అయి మానవ మనుగడకు ఎన్నో విధాలుగా ఉపయోగ పడతాయి అన్నారు. తెలంగాణలో హరితహారం గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని తెలంగాణ అంతా గ్రీనరి పెరిగే దిశగా పనిచేస్తున్నారు అన్నారు. కేసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ సంతోష్ కుమార్ రాష్టంలో కాదు ప్రపంచ వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టి రేపటి తరాలకు మొక్కలు, వాటి ఆవష్యకతను తెలియచేస్తూ కృషి చేస్తున్నారు అన్నారు. ఇంతటి అవకాశం కల్పించిన రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జెజెఎస్ జీవన మార్గ కేంద్రం

### ప్రారంభం చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్పర్సన్

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 34 వ వార్డ్ లో జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్ మరియు క్రైం ఎరాడికేషన్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో జేజేఎస్ జీవన మార్గ కేంద్రం ను






ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,పట్టణ యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి, జేజెఎస్ రాష్ట్ర చైర్మన్ వసంత్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు కొమురవెల్లి భూమేష్, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస, కార్యదర్శి నాగేంద్ర శర్మ, సైకాలజిస్ట్ కౌన్సిలర్లు, రాజేందర్ బోండ్ల, పవన్ వావిలాల జన్మభూమి సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకురాలు

## డా. భోగ శ్రావణి ముందస్తు అరెస్ట్

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, కరీంనగర్ లోక్ సభ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మంగళవారం రాత్రి



పోలీసులు అక్రమంగా అరెస్టు చేయగా, అట్టి విషయంపై నిరసన కార్యక్రమాలు చేస్తారని నెపంతో బుదవారం జగిత్యాల పోలీసులు బిజెపి నాయకురాలు డా. బోగ శ్రావణి ప్రవీణ్ ను ఉదయం ముందస్తు హౌస్ అరెస్టు చేయడం జరిగింది.

## రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టిన బిజెపి

- బండి సంజయ్, ఈటలను అరెస్టు చేయాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ ఏప్రిల్ 05 (ప్రజా మంటలు) :** తమ రాజకీయాల ఎదుగుదల కోసం అమాయకులైన రాష్ట్ర విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి బిజెపి పెద్ద కుట్ర చేసిందని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు బుధవారం హుజూరాబాద్ లోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అనేక సంక్షేమ పథకాలను చేపడుతూ ప్రజల మన్నలను పొందుతున్న బిఆర్ఎస్ పార్టీనీ ఎలాగైనా అప్రతిష్టపాలు చేయాలని బిజెపి మొదటి నుండి ప్రయత్నిస్తుందని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ అబద్దాలు ప్రచారం చేస్తూ పార్టీని దెబ్బతీయాలని చూసిన ప్రజల మనసుల నుండి గులాబీ జెండాను తీసివేయలేకపోవడంతో బిజెపి అగ్ర నాయకుల సూచనల మేరకు పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. పేపర్ లీకేజీ పేరిట నాటకం అడిస్తు ప్రజల్లో ప్రభుత్వం ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రయత్నించారని అన్నారు. మంగళవారం జరిగిన పదవ తరగతి పరీక్షల్లో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ల సూచనల మేరకు ఈ నాటకం జరిగిందని అన్నారు. కేవలం అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేయడానికి తల్లిదండ్రుల్లో అభద్రతా భావాన్ని పెంపొందించడానికి హిందీ పేపర్ లీక్ అయినట్లుగా కథ అల్లారని దానిలో బిజెపి కార్యకర్తలు ఉన్నారని వారి కుట్రను పోలీసులు చేదించడంతో దిక్కుదోచలేదని అన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పిఏ నరేందర్ తన సెల్ ఫోన్ ద్వారా వాట్సప్ మెసేజ్ పంపారని, లీకేజీ డ్రామాకు బండి ఈటలలే కారణమని అన్నారు నిన్న అరెస్ట్ అయిన మహేష్ కూడా ఈటెల అనుచరుడైనని పిల్లల జీవితాలతో ఆడుకోవడానికి బండి సంజయ్, ఈటెల రాజేందర్ లకు ఎలా మనసుప్పిందని అన్నారు. బండి సంజయ్ ఈటెల రాజేందర్ లను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని కౌశిక్ రెడ్డి కోరారు. పిల్లల జీవితాలతో ఆడుకోవడం బిజెపి నాయకులకే చెల్లిందని ఆయన విమర్శించారు ఓట్ల కోసం ప్రతిష్ట పెంచుకోవడం కోసం దిగజారుడు రాజకీయాలు చేయడం వారికే చెల్లిందని అన్నారు. దొంగే దొంగ



దొంగా అన్నట్టుగా బిజెపి నాయకుల వ్యవహారం ఉన్నదనీ అన్నారు. పేపర్ లీకేజీ పేరుతో బిజెపి నాయకుల ఆడుతున్న నాటకాన్ని ఇప్పటికైనా మానుకోవాలని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడరాదని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంధేరాధికా, మండల అధ్యక్షురాలు ఇరుమల్ల రాణి, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, కల్లేపల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య తోనే సమాజ పురోగతి సాధ్యం

- బలగం కొమురయ్య (కేతిరి సుధాకర్ రెడ్డి)

**హుజురాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** విలువలతో కూడుకున్న విద్య నేటి సమాజ పురోగతికి ఊతమిస్తుందని బలగం సినిమా కొమురయ్య పాత్రధారి కేతిరి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో విద్యార్థులు విజయం సాధించాలంటే పోటీతత్వం బాగా ఉన్న ఈ రోజుల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. చదువుపైనే శ్రద్ధ పెట్టాలని ఇతర అంశాలపై దృష్టి సారిస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించడానికి ముందుకు వచ్చిన వాగ్దేవి డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న యాజమాన్యం తీరును ఆయన కొనియాడారు. అనంతరం కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... కరోనా ముందు కాలేజీలో 1300 మంది చదువుకునే వారిని విపత్కర సమయం తర్వాత ఎన్నో ఒడిదుడుకులకు ఎదుర్కొని కాలేజీకి పునర్ వైభవం తీసుకొని రావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే పిల్లలకు మరింత నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాలేజీలో చదువుకొని, ఎన్.సి.సి. తోపాటు వివిధ అంశాలలో బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు:**

వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సంస్కృతి అంశాలు ఆహుతులను విశేషంగా




ఆకట్టుకున్నాయి. అమ్మాయిలు చేసిన శాస్త్రీయ నృత్యాలు ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సలహాదారులు పి. శంతన్ రెడ్డి, కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఏ కె వి ఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, ట్రస్మా మండల అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్, విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, వి- బిలీవ్ మేనేజింగ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**హుజురాబాద్ ఏప్రిల్ 05 (ప్రజా మంటలు) :** భారతమాజీ ఉప ప్రధాని అణగారిన కులాల హక్కుల ప్రదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతోత్సవం బుధవారం హుజురాబాద్ లోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద , మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ ఆర్డిఓ బి హరి సింగ్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఇల్లందుల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, వారి హక్కుల సాధన కోసం శతవిధాలా ప్రయత్నం చేసిన అవిశ్రాంత పోరాట యోధుడని, బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొని పేదరికం అనుభవించి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి పార్లమెంటులో 50 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా సభ్యుడిగా వివిధ కేంద్రమంత్రి పదవులను అలంకరించి ఉప ప్రధాని స్థాయికి చేరుకున్న మహనీయుడని అభిప్రాయపడ్డారు. మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత పయని%శీ%చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ విగ్రహ దాత వర్ధినేని రవీందర్రావు,



పలువురు జయంతోత్సవ కమిటీ నాయకులు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్

## కార్పొరేషన్ చైర్మన్గా గెల్లు శ్రీనివాస్

- నియామకం పట్ల హర్షం, సంబరాలు

**హుజురాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ... పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన టిఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు సీఎం కేసీఆర్ రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి కేటాయించి సముచిత న్యాయం చేశారని అన్నారు. శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు మారే పల్లి సుశీల కల్లేపల్లి రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, మక్కపల్లి కుమార్, బర్మవత యాదగిరి నాయక్, గని శెట్టి ఉమామహేశ్వర్ వేన్నంపల్లి కిషన్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ భూసారపు బాబురావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ్ర నరేష్, దండ విక్రం రెడ్డి, మహేందర్ యాదవ్, కొలిపాక సమ్మయ్య, ఖాలీద్ హుస్సేన్, చంద్రశేఖర్, గోస్కుల లక్ష్మి, ఉప్పు శ్రీనివాస్, చందా గాంధీ, కోలిపాక అజయ్, బత్తుల సమ్మయ్య, బాలరాజు, రమేష్



యాదవ్, పంజల శ్రీధర్ గౌడ్, తులసి లక్ష్మణమూర్తి, యాదగిరి, రాజేష్, చక్రపాణి, మధుకర్ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## నేలపోగులలో "బలగం" సినిమా ప్రదర్శన

### ఏర్పాటు చేసిన ఎంపీటీసీ డా. గుగ్గిల్ల నర్సయ్య

**జనగామ ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో అంబేద్కర్ బొమ్మ వద్ద ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రజలు వీక్షిం చడానికి సినిమా ప్రదర్శిం చారు. ఈ సినిమా పల్లెటూరి కుటుంబ నేపథ్యం అన్నద మ్ముల తల్లిదండ్రుల తోబుట్టుల ప్రేమ అనురాగాల గురించి తీసిన డైరెక్టర్ వేణు కు ప్రత్యేక ధన్యవాదాలు. గ్రామ పెద్దలు, యువతి యువకులు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని బలగం సినిమాను చూశారు.



## నూతనంగా ఎన్నికైన జిల్లా బార్ అసోసియేషన్

### అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్లో బుదవారం మర్యాద పూర్వకంగా కలవగా వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



## కులాంతర వివాహం చేసుకున్న వారికి

## ప్రోత్సాహక చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా ప్రభుత్వ పరంగా నిర్వహించిన సభలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళు లు అర్పించి, కేక్ కట్ చేసి, వారి సేవలను స్మరించుకునీ, కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహక చెక్కులు ఒక్కొక్కరికి 2 లక్షల 50 వేలు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, లైబ్రరీ చైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, కలెక్టర్ యాస్మీన్ భాషా,ఎస్పీ ప్రభాకర్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, మంద మకరందు, షెడ్యూల్ కులాల శాఖ అధికారి రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బాలే లత శంకర్, మేక పద్మావతి పవన్, నక్క జీవన్, నాయకులు లక్ష్మి నారాయణ, ధూమాల రాజ్ కుమార్, బండ శంకర్, దేవయ్య, గంగారాం, రాజేందర్, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ అండదండలతోనే పేదల భూములు కబ్జాలు

**తరిగొప్పుల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** మండలంలోని సోలిపురం గ్రామంలో సొమావారం అధికార పార్టీ నాయకులు టిఆర్ఎస్ గుండాలు గొల్ల కురుమల భూములను కబ్జా చేసి గొల్ల కురుమలపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులను పరామర్శించి సంఘటన స్థలం పరిశీలించిన నాయకులు. కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ గత 50 సంవత్సరాల నుండి గొల్ల కురుమలు జీవనోపాధి కోసం గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో అధికార పార్టీ నాయకులు కావాలని కబ్జా చేసి గొల్ల కురుమలకు అన్యాయం చేస్తున్నారు, కావున అధికారులు వెంటనే స్పందించి గొల్ల కురుమలకు చెందిన భూములు వారికి ఇప్పించగలరని అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సంపత్, గ్రామ సర్పంచ్ ఎర్ర లక్ష్మి సిద్ధులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కంచరాములు, జయ మల్లేష్, చెవిటి అర్జున్, ఎర్ర సిద్ధులు, గదేపక శ్రీనివాస్, యాదగిరి కొమురయ్య రాజయ్య తదితరులు పరామర్శించారు.





**కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మృతి పట్ల మౌనం పాటించి సభను ప్రారంభించిన కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

## హనుమాన్ భక్తులకు సేవలు

### తల్లిదండ్రుల యాదిలో దేవేందర్ - భాగ్యలక్ష్మి దంపతులు

**జగిత్యాల ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** తల్లిదండ్రుల పేరిట ప్రతియేటా హనుమాన్ భక్తులకు సేవలను అందిస్తున్న పట్టణానికి చెందిన ముసిపట్ల దేవేందర్. మండు టెండల్లో మనసారా హనుమంతున్నీ నింపుకొని పాదయాత్రతో కొండ గట్టుకు తరలిపోతున్న హనుమాన్ భక్తులకు ఎంతో కొంత సేవచే యాలనే తలంపుగా దేవేం దర్ గత మూడేండ్లుగా వివిధ జిల్లాల నుంచి కొండగట్టు అంజన్నను దర్శించు కోవడానికి వస్తు న్న హనుమాన్ దీక్షా పరులకు ముసిపట్ల వెంకట రమణయ్య వెంకట లక్ష్మి పేరిట రాజారాం ప్రధాన రహదారిపై ఓ శిబిరాన్ని ఏర్పాటు చేసి హనుమాన్ భక్తులకు తాగునీటి సదుపాయం తోపాటు అరటి పండ్లను ఇతోధిక సహాయంగా పంపిణీ చేస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com